


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


Voice of the leader

ఒడిశా లోని బాలాసోర్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదం దిగ్భ్రాంతి కలిగించింది. ఆ ప్రమాదంలో బంధువులు, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలి. వారంతా త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ఒక్క ఛాన్స్ ఇస్తే ప్యాలెస్‌లో పడుకున్నాడు

## నారా లోకేష్ ధ్వజం

నాలుగేళ్లలో రూ.12లక్షల కోట్ల అప్పు చేశాడు

చంద్రన్న మ్యానిఫెస్టోతో తాడేపల్లి ప్యాలెస్ లో భూకంపం

పరదాల్లేకుండా జనంలోకి రాలేని బతుకు జగన్‌ది

క్లైమోర్ మైన్లకే భయపడని ఫ్యామిలీ మాది

చీకట్లో గుడ్లు విసరడం కాదు, దమ్ముంటే నేరుగా రండి

జగన్ పాము కంటే ప్రమాదం, కుటుంబ సభ్యులనే మింగేస్తాడు

మైదుకూరును కబ్జాలకు నిలయంగా మార్చిన రఘురామరెడ్డి

బహిరంగసభలో విరుచుకుపడిన యువనేత నారా లోకేష్



ఎన్నికల సమయంలో జగన్ ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అన్నాడు. ఒక్క చాన్స్ ఆయన ఇస్తే పీకింది ఏంటి? రాష్ట్రాన్ని నాశనం చేసి ప్యాలస్ లో పడుకున్నాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. మైదుకూరు రాయలకూడలిలో శనివారం నిర్వహించిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక 12 లక్షల కోట్ల అప్పు చేసాడు. పుట్టే ప్రతి బిడ్డ మీద జగన్ చేసిన అప్పు రూ.2 లక్షలు. జగన్ అప్పుల అప్పారావు. చంద్రన్న సంపద సృష్టికర్త. జగన్ ది కక్ష సాధింపు. చంద్రన్నది రాజనీతి. వైసిపి అంటే కోడికత్తి, కోడి గుడ్డు. VIIIలో

# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు



వినియోగదారులపై రూ. 57.188 కోట్ల భారం

విద్యుత్ కృత్రిమ కొరత సృష్టించి అధికధరకు కొనుగోళ్ళు

ఒక్కో యూనిట్ కు అదనంగా రూ.4.02 చెల్లింపు

మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాళ్లే

విద్యుత్ పై మహానాడులో టిడిపి తీర్మానం

సామాన్య ప్రజానీకంపై విద్యుత్ భారం భరించరానిదిగా తయారైంది. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అవినీతి కారణమా విద్యుత్ వినియోగదారులపై రూ. 57.188 కోట్ల భారం పడింది. విద్యుత్ పంపిణీని క్రమబద్ధీకరించకుండా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి, కమిషన్ లు దండుకున్నారన్న ఆరోపణలున్నాయి. స్మార్ట్ మీటర్ల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ చేసేందుకు మార్గం ఏర్పరచారు. రూ. 18 వేల విలువ చేసే స్మార్ట్ మీటర్ ను రూ. 30 వేలకు కొనుగోలు చేయటం ద్వారా కమిషన్ ల రూపంలో దాదాపు రూ.12 వేల కోట్లు ప్రజాధనం అక్రమార్కుల జేబుల్లోకి చేరుతోంది. ఆ భారమంతా వినియోగదారులపై పడుతోంది. వీటికి తోడు టారిఫ్ ల కుదింపు, శ్లాబుల మార్పు, అదనపు డిపాజిట్ ల రూపంలో 7 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు. విద్యుత్ చార్జీల పెంపు కారణంగా వినియోగదారులపై రూ. 17,093 కోట్ల రూపాయల అదనపు భారం పడింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు రూ. 36,261 కోట్లు, హిందుజా సంస్థకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు రూ. 2,883 కోట్లు భారాన్ని సైతం వినియోగదారులే భరించాల్సి వుంది. 2014 లో 22.5 మిలియన్ యూనిట్ ల లోటు తో వున్న విద్యుత్ రంగం, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన చర్యల ఫలితంగా 10 వేల మెగా వాట్ ల అదనపు విద్యుత్ ? 2లో

# చంద్రబాబు చిత్రపటాలకు వాడవాడలా క్షీరాభిషేకాలు

రాజమహేంద్రవరం మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజారంజక మ్యానిఫెస్టో పట్ల సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమవుతున్నాయి. అన్నివర్గాల ప్రజలకు




మీకు పుణ్యముంటుంది, ముందస్తుకు వెళ్ళకండి
మేం ఇంకా ఏం సంపాదించలేదు.

తన సుదీర్ఘ రాజకీయజీవితంలో ఇది బెస్ట్ మ్యానిఫెస్టో అన్న కన్నా

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంతో కన్నా సత్తెనపల్లిలో ప్రచారానికి శ్రీకారం

ప్రజలకు భవిష్యత్ పై భరోసా కల్పించింది

ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు



ప్రయోజనం చేకూర్చేవిధంగా మ్యానిఫెస్టో ను ప్రకటించినందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు వాడవాడలా క్షీరాభిషేకాలు జరుపుతున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో నాయకులు చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. రాష్ట్రంలోనే సీనియర్ నాయకులలో ఒకరైన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ శనివారం సత్తెనపల్లిలో చంద్రబాబు చిత్రపటానికి తెలుగుమహిళలతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. సత్తెనపల్లి టీడిపి ఇంచార్జ్ గా నియమించిన అనంతరం ఆ నియోజకవర్గంలో కన్నా అధికారికంగా నిర్వహించిన తొలి కార్యక్రమం ఇదే కావటం విశేషం. దీంతో రానున్న ఎన్నికలకు సంబంధించి సత్తెనపల్లి నియోజకవర్గంలో లాంఛనంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టినట్టయింది. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో 2లో

చైతన్యరథం

# మైదుకూరులో యువగళానికి జన ప్రభంజనం

• యువనేతను చూసేందుకు కిక్కిరిసిన జనం • దారిపొడవునా లోకేష్ కు అపూర్వ స్వాగతం

అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మైదుకూరు పట్టణంలో జనప్రభంజనంలా మారింది. 115వరోజు పాదయాత్ర మైదుకూరు శివారు విశ్వనాథపురం నుంచి ప్రారంభమైంది. యువనేత పాదయాత్ర సందర్భంగా మైదుకూరు పట్టణం పసుపుమయమైంది. పట్టణ వీధుల్లో యువనేతకు వివిధ





వర్గాల ప్రజలు భారీగా ఎదురేగి హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యువనేత ముందుకు సాగారు. వివిధ వర్గాల ప్రజలు లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను స్థానిక ప్రజలు లోకేష్ దృష్టికి తెచ్చారు. జగన్ పాలనలో అందూ బాధితులే, జగన్ పన్నుల బాదుడు కారణంగానే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని లోకేష్ తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలు, తాగునీటి సమస్య ను టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మైదుకూరు పట్టణ ప్రజలు, ఉల్లిరైతులు, కిడ్నీ బాధితులు, వివిధ గ్రామాల ప్రజలు యువనేతను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పి యువనేత ముందుకు సాగారు. 115వరోజున లోకేష్ 10.2 కి.మీ. దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1480.6 కి.మీ మేర కొనసాగింది.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

ధరలేక పంటను చేలోనే వదిలేశాను!

-చెన్నారెడ్డి, రైతు, చాపాడు

గతేడాది 8 ఎకరాలు అరటితోట సాగు చేశా. రూ.12 లక్షలు పెట్టుబడి అయింది. కానీ గెలలు మాత్రం చెట్లకే ఉన్నాయి. రేటు లేకపోవడంతో కోస్తే ఖర్చులకు కూడా రావని వదిలేశా. ఒక్క కోత మాత్రమే కోశా..అప్పుడు రూ.2.30 లక్షలు వచ్చాయి. ఇక కోసింది లేదు. రైతు భరోసా కేంద్రాల్లో వైసీపీ వాళ్లకే మందులు ఇస్తున్నారు. ఏమన్నా చెప్పాలన్నా భయంగా ఉంది. ఏం చెప్తే పోలీసులు వచ్చి ఇంటి ముందు తెల్లవారుజామున వాలిపోతారని భయపడుతున్నాం. ఇళ్లు కట్టుకోవడానికి ఇసుక కూడా అందుబాటులో ఉండటం లేదు. కడప జిల్లాకు ఉన్న ఇసుక వనరులు ఏజిల్లాలో లేదు. అయినా ఇసుక కోసం అవస్థ పడుతున్నాం. ఇక్కడి ఇసుక నెల్లూరు, పొరుగు రాష్ట్రాలకు తరలించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

చదువులేదని దుల్హాన్ ఇవ్వలేదు

-షేక్.హబీదా, మైదుకూరు

నాలుగు నెలల క్రితం నా కూతురుకు వివాహం చేశా. దుల్హాన్ కింద ఆర్థిక సాయం కోసం అప్లై చేశా. నా అల్లుడు పదవ తరగతి చదవారు. కానీ నా కూతురు తొమ్మిది వరకే చదవింది. ఇద్దరికీ పదవ తరగతి సర్టిఫికేట్ ఉంటేనే దుల్హాన్ వస్తుందని చెప్పారు. దీంతో చేసేదేమీ లేక చేసిన అప్పును తీర్చేందుకు బీటీలు కడుతున్నా, నాకు భర్త కూడా లేదు. కనీసం తండ్రి లేని కూతుళ్లకైనా నిబంధనలు సడలించి దుల్హాన్ అమలు చేస్తే..మాలాంటి తల్లులకు ఆర్థిక భారం తగ్గుతుంది.

తప్పుడు కేసుపెట్టి షాపు తొలగించారు



-వెంకటసుబ్బయ్య మైదుకూరు

నేను పాత ఇనుము కొనుగోలు చేసి వ్యాపారం చేస్తుంటా. రెండేళ్ల క్రితం వైసీపీ నేతలు వచ్చి నా షాపును తొలగించారు. నేను కొనుగోలు చేయని ఇనుమును కొనుగోలు చేశానని బెదిరించారు. అవసరమైతే సీసీ కెమరాలు చెక్ చేసుకోండని చెప్తే..ఏంట్రా చూసేది అని దౌర్జన్యం చేశారు. రెండేళ్లుగా షాపు పెట్టుకోవాలన్నా భయం వేస్తోంది. వైసీపీ నేతలు కాలువల్లో పూడిక తీయకుండా బిల్లులు మార్చుకున్నారు. దాన్ని ఫోటోలు తీసి, సోషల్ మీడియాలో పెట్టినందుకు నా కాలు విరగ్గొట్టారు. నాపై దాడి జరిగిందని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు పెడితే..తిరిగి నాపైనే కేసు పెట్టి జైల్లో పెట్టారు.

పెన్షన్ ఇవ్వకుండా ఇచ్చినట్లు రాసుకున్నారు

-విమల, మైదుకూరు

నా భర్త చనిపోయి మూడేళ్లు అయింది. నాకు రేషన్ కార్డు లేదు..పెన్షన్ రాదు. కానీ పెన్షన్ రెండేళ్లుగా పెన్షన్ వస్తున్నట్లు పుస్తకంలో రాశారు. నాకు ఇంటి పట్టా కూడా ఇవ్వలేదు..అయినా సెంటు పట్టా వచ్చిందని పుస్తకంలో వేశారు. సచివాలయంలోకి వెళ్లి నాకు పెన్షన్ వస్తోంది. సెంటు స్థలం ఇచ్చినట్లు పుస్తకంలో వేశారని అడిగితే..పుస్తకంలో వచ్చింది కాబట్టి పెన్షన్, సెంటు స్థలం ఇస్తామని చెప్పారు. కానీ నాలుగు నెలలుగా తిప్పుకుంటున్నారు తప్ప నాకు స్థలం ఇవ్వలేదు.





# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు

## ఈ) విద్యుత్ బాదుడు రూ.57 వేల కోట్లు

- జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారు.
- కమీషన్ల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారు.
- అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారు?
- నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు-సాంకేతిక లోపంగా కలరింగ్
- కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారు
- స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారు. ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారు.
- సెకీ ఒప్పందం ద్వారా రూ.20 వేల కోట్లు భారం విద్యుత్ వినియోగదారులపై వేస్తారు.

### విద్యుత్ ఛార్జీలు, అప్పులు బాదుడు రూ.57,188 కోట్లు

- టారిఫ్ ల కుదింపు, స్లాబుల మార్పు, ఫిక్స్ డ్ ఛార్జీలు, అదనపు డిపాజిట్లు రూపంలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు.
- 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపుతో వినియోగదారులపై పడిన భారాలు రూ.17,093 కోట్లు
    1. 2020 ఫిబ్రవరిలో 500 యూ. దాటిన వారిపై 90 పై. పెంపుతో... రూ.1,300 కోట్లు
    2. 2020 మే మాసంలో (కరోనా) స్లాబులు మార్పుతో .................. రూ.1,500 కోట్లు
    3. 2021 ఏప్రిల్ లో కి.వాట్ కి రూ.10 పెంచడంతో.................... రూ.3,542 కోట్లు
    4. 2014-19 ట్రూఅప్ ఛార్జుల పేరుతో ................................. రూ.3,669 కోట్లు
    5. ఏప్రిల్, 2022 స్లాబులు కుదించి పేరుతో........................... రూ.4,300 కోట్లు
    6. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో .......................... రూ.700 కోట్లు
    7. 2021-22 విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో..................... రూ.3082 కోట్లు

    మొత్తం..................... .................. రూ.18093 కోట్లు

- పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు.......................... రూ.36,261 కోట్లు
- హిందుజాకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు .................................. రూ.2,834 కోట్లు

    మొత్తం ........................................ రూ.57,188 కోట్లు

- 2014 లో 22.5 మి.యూనిట్ల లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలైంది.



# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు

- 2014 లో 9,529 మెగావాట్ల సామర్థ్యాన్ని చంద్రబాబు నాయుడి ప్రభుత్వం 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి జగన్ రెడ్డికి మిగులు విద్యుత్ ఇచ్చింది.
- చంద్రబాబు ప్రభుత్వం 10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచారు.
- విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగాం. నాడు కరెంటు కోతలు లేవు. ధరలు పెంచలేదు.
- జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదు.
- కరెంట్ కోతలు బాగా పెరిగాయి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు.
- సేవలు నామమాత్రమైనప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకు? ఇందుకు కారణం ప్రభుత్వ అసమర్థత, అవినీతి కాదా?
- పట్టణాల్లో 8 గంటలు, గ్రామాల్లో 12 గంటలు కరెంటు కోత వుండేది. ఈ స్థితిలో చంద్రన్న తన అనుభవం, ప్రతిష్ట, కఠోర కష్టంతో 3 నెలల్లోనే కరెంటు కోతల్ని నివారించారు.
- విండ్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో రూ.36 వేల కోట్ల పెట్టుబడితో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 19,080 మెగావాట్లకు పెంచారు. అంటే అదనంగా 10 వేల మె.వా. విద్యుత్ ఉత్పత్తి పెంచి మిగులు జగన్‌రెడ్డి చేతిలో పెట్టారు.
- 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు నాయుడు ఒక్కరే 15 వేల మెగావాట్లు ఉత్పత్తి చేశారు.
- దేశంలోనే మొదటిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్‌ను కర్నూలులో స్థాపించింది ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబే.
- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లోటును అధిగమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమే.
- రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్ లోటును 100 రోజుల్లో అధికమించిన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు నాయుడు. మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మి లాభాలు సాధించిన ఘనత చంద్రన్న ప్రభుత్వానిదే.
- సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కుల ఏర్పాటు చేసి, 7 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సాధించి రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడిది.
- సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది సున్నా. పీపీఏలు రద్దు చేసి సోలార్ పార్కులుపై దాడులు చేయించాడు.
- చంద్రబాబు నాయుడు ఐదేళ్లలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి నాలుగేళ్లలో ఇచ్చింది 8 లక్షలు మాత్రమే.
- చంద్రబాబు నాయుడు ఐదేళ్లలో 3.26 లక్షల మోటార్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం లక్షా 17 వేలు మాత్రమే.



చైతన్యరథం

# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు

- చంద్రబాబు నాయుడు ఐదేళ్లలో ఎప్పుడూ విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. కరెంటు కోతలు లేవు.
- చంద్రన్న జగన్ చేతిలో పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షోభం ఉండేది కాదు.
- విద్యుత్ రంగంలో చంద్రన్న చేసిన కృషికి కృతజ్ఞత లేదు సరికదా పైగా నిందలు వేస్తున్నారు. ఆడలేక మద్దెల ఓడు అంటున్నారు.

## తండ్రీ కొడుకుల చేతగానితనం

- యూనిట్ రూ. 16 కు కొని డిస్కంలను రూ. 6,600 కోట్లు నష్టాల్లోకి నెట్టిన ఘనత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిది. ఆయన నిర్వాకం కారణంగా బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక డిస్కంలు దివాళా తీశాయి.
- జగన్ రెడ్డి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, ఎడాపెడా అప్పులు తెచ్చి విద్యుత్ వినియోగదారులపై ఇప్పటికే రూ. 57,188 కోట్లు భారాలు మోపారు.
- ఇప్పుడు గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పేరుతో మరో రూ. 30 వేల కోట్లు భారాలు వేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.
- విద్యుత్ సంస్థలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం సోలార్, విండ్ పవర్ ను కొనుగోలు చేయకుండా కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ రూ. 10 లు పైనే కొంటూ రోజుకు రూ. 10 కోట్లు తగలేస్తున్నారు.
- 2019-22 మధ్య బహిరంగ మార్కెట్ లో రూ. 12,200 కోట్లకు కొనుగోళ్లు చేశారు.
- థర్మల్ పవర్ స్టేషన్లలో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు
- సోలార్, విండ్ పవర్ లను పూర్తిగా పడకేశారు.

## ప్లాంట్ల బ్రేక్ డౌన్ కి కారణాలు:

- NTPS లో బ్రేక్ డౌన్ కారణంగా 6 యూనిట్లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కేవలం ఒక్క యూనిట్ లో మాత్రమే ప్రస్తుతం ఉత్పత్తి జరుగుతున్నది.
- మొత్తం 1760 మెగవాట్లకు గాను ప్రస్తుతం కేవలం 500 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతున్నది.
- ప్రతీ సమ్మర్ సీజన్ లో సాంకేతిక కారణాలు చెప్పడం జగన్ చేతగాని తనానికి నిదర్శనం.
- కమీషన్ల కోసం తన బినామీ కంపెనీలైన షిరిడీసాయి, హిందుజాలకు దోచిపెడుతూ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేస్తున్నాడు.
- బినామీల నుంచి విద్యుత్ పరికరాలు కొనుగోలు చేయడమే NTPS బ్రేక్ డౌన్ కు ప్రధాన కారణం.
- రూ. 61 వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్ విలువను రూ. 1.30 లక్షలకు పెంచి కొన్నారు.
- నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు-సాంకేతిక లోపంగా కలరింగ్



# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు

**షిర్డిసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కు రూ.2,629 కోట్లు బిల్లు చెల్లించారు. (కేవలం SPDCL పరిధిలో)**

| | |
|---|---|
| 2019-20 లో............................ | రూ.469 కోట్లు |
| 2020-21 లో............................ | రూ.612 కోట్లు |
| 2021-22 లో............................ | రూ.945 కోట్లు |
| 2022-23 లో డిసెంబర్ వరకు .......... | రూ.598 కోట్లు |
| **మొత్తం .....................** | **రూ.2,624 కోట్లు చెల్లించారు.** |

**హిందుజాకు దోచిపెడుతున్న ప్రజాధనం:**

- హిందుజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (HNPCL) నుంచి విద్యుత్ కొనుగోలు చేయకుండానే స్థిర ఛార్జీల పేరుతో ఆ కంపెనీకి రూ.2,834 కోట్లు చెల్లించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఈ అప్పు చెల్లించడానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ లిమిటెడ్ (REL) నుంచి 9.5 శాతం వడ్డీతో అప్పు తీసుకోవాలని డిస్కంలను ఈ ప్రభుత్వం ఆదేశించింది.
- రూ. 2,834 కోట్లు చెల్లించాల్సిన అవసరం లేదని జుడీషియల్ ప్రివ్యూలో న్యాయనిపుణులు చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి గారు చెల్లించడానికే నిర్ణయించాడు.
- దీనికి ప్రధానకారణం హిందుజాకు చెందిన హైదరాబాద్ లోని 11 ఎకరాల భూములను క్విడ్ ప్రోకో పద్ధతిలో కొట్టేయడానికి స్కెచ్ వేశారు.
- జగన్ రెడ్డి సొంత లాభం కోసం అప్పులు చేస్తూ ఆ భారాలను విద్యుత్ వినియోగదారులపై మోపబోతున్నారు.

**బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు**

- ఆర్టీఐ సమాచారం మేరకు 2019-22 మధ్య మార్కెట్ కొనుగోళ్ల రూ. 12,200 కోట్లు.
- సరాసరి మార్కెట్ యూనిట్ కొనుగోలు రేటు రూ.8.77
- డిస్కంల యావరేజ్ కొనుగోలు రేటు రూ.4.75
- అదనంగా యూనిట్ కు చెల్లించింది రూ.4.02
- పై లెక్క ప్రకారం చూస్తే బహిరంగ మార్కెట్ కు అదనంగా రూ. 6,000 కోట్లు చెల్లించారు.
- ఇది అసమర్థతనా? లేక కమిషన్ల కోసమా?

**తగినన్ని బొగ్గు నిల్వలు ఉంచడం లేదు:**

| | | |
|---|---|---|
| విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ లో | 71,875 మె.టన్నులు | 3 రోజులకు |
| రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ లో | 38,535 మె.టన్నులు | 1 ½ రోజులకు |
| కృష్ణాపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రంలో | 47,901 మె.టన్నులు | 2 రోజులకు |
| హిందుజా థర్మల్ పవర్ ప్లాంట్ లో | 13,456 మె.టన్నులు | 1 రోజుకు |



చైతన్యరథం

# విద్యుత్ వినియోగదారులపై బాదుడే బాదుడు

### సెంట్రల్ గవర్నమెంట్ స్టేషన్స్ (CGS) కొనుగోళ్లు ఎందుకు నిలిపివేశారు?

| | |
|---|---|
| 1. NTPC కుడిగి | 244.56 MW |
| 2. NTECL వల్లూరు | 86.15 MW |
| 3. NTPL (TN) | 21.33 MW |
| 4. NNTS | 52.70 MW |
| మొత్తం | 504 MW |

- డిస్కంల ప్రతిపాదనల ప్రకారం 2023-24లో CGS లలో 12,843 మి.యూ విద్యుత్ అందుబాటులో ఉంది.
- బహిరంగ మార్కెట్ విద్యుత్ సరాసరా ధర రూ. 8.77 (2022)
- CGS విద్యుత్ యావరేజ్ ధర 5.77
- వ్యత్యాసం యూనిట్ కు రూ. 2 లు
- తక్కువ రేటుకు వచ్చే CGS నుంచి ఎందుకు కొనుగోలు చేయడం లేదు? డిస్కంలు కోరినా ఎందుకు అనుమతించలేదు?
- అధిక రేట్లకు మార్కెట్ కొనుగోళ్లు పెరగడానికి ఇది కారణం కాదా? అలాగే RTPP ని బ్యాక్ డౌన్ చేశారు.
- మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేశారు. గ్రీన్ ఎనర్జీ పిపిఏ లను రద్దు చేశారు. విద్యుత్ కొనలేదు.
- రివర్స్ టెండరింగ్ పేరుతో 9640 MW పోలవరం జల విద్యుత్ ప్రాజెక్టును పూర్తి చేయలేదు.
- కృష్ణపట్నం స్టేజ్ -2 లో 800 మె.వా, నార్ల తాతారావు థర్మల్ స్టేషన్ స్టేజ్ V లో 800 మె.వా సకాలంలో పూర్తి చేయలేదు.
- తగు కోల్ స్టాక్ మెయింటెనెన్స్ లేదు. కేంద్రం నుండి గ్యాస్ రాబట్టలేదు.
- ఇవి సకాలంలో చేసి ఉంటే మార్కెట్ విద్యుత్ కొనుగోళ్లకు అదనంగా రూ 6 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన దుస్థితి ఉండేది కాదు.
- దీనికి కారణం ప్రభుత్వ అవినీతి, అసమర్థత కాదా?

**తీర్మానం:**

మోటార్లకు మీటర్లు పెట్టడం రైతు మెడకు ఉరి వేయడమే. వెంటనే మోటార్లకు మీటర్లు ఉపసంహరించుకోవాలి. స్మార్ట్ మీటర్లలో అధిక రేట్లకు కొనుగోలు ద్వారా, ప్రైవేటు విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ ఒప్పందాలలో కమీషన్ల కోసం వినియోగదారులపై రూ.57 వేల కోట్ల భారాలు మోపడాన్ని, వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తమ బినామీ కంపెనీలైన షిరిడీసాయి, హిందూజాలకు దోచిపెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా తీవ్రంగా ఖండిస్తోంది. నాసిరకం పరికరాల వాడకం వల్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లలో బ్రేక్ డౌన్‌లు వస్తున్నాయి. దీనివల్ల కరెంటు కోతలు పెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఒప్పందాలపై విచారణకు ఆదేశిస్తాం. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని మహానాడు డిమాండ్ చేస్తున్నది.



# కేసి కెనాల్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటాం

## నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కెసి కెనాల్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం మైదుకూరు నియోజకవర్గం నాగాయపల్లె రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామ ప్రజలంతా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాం. వ్యవసాయానికి మాకు కేసీ కెనాల్ నుండి నీరు అందుతుంది. వైసీపీ పాలనలో కాలువ మరమ్మతులు చేయకపోవడంతో నీరు సరిగా రావడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక కేసీ కెనాల్ మరమ్మతులు చేయించాలి. పొలం వెళ్లేందుకు నాగాయపల్లె నుండి నెర్రవాడ కు సరైన రోడ్డు మార్గం లేదు. వైసీపీ నాయకులను ఎన్నిసార్లు అడిగినా రోడ్డు గురించి పట్టించుకోవడం లేదు. సోమాపురం నుండి ఎస్సీకాలనీకి సరైన రోడ్డు లేక రైతులు ఇబ్బందిపడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరుతున్నాం. మొర్రాయపల్లె గ్రామంలో శ్మశానం ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాల్వలు, సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణను గాలికొదిలేశారు. ముఖ్యమంత్రి జగన్ నిర్వాకం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61 నిండు ప్రాణాలు బలయ్యాయి. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మొర్రాయపల్లెలో శ్మశానవాటిక ఏర్పాటుచేస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



## వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయి

### నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం మైదుకూరు మున్సిపల్ ఆఫీసు వద్ద పట్టణ ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని 15వవార్డుతోపాటు వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వీధిలైట్లు లేకపోవడంతో చీకటిలోనే ప్రజలు బిక్కుబిక్కుమంటూ నడవాల్సి వస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాథుడు లేడు. డ్రైనేజీ పూడిక తీయకపోవడంతో మురుగునీరు, దుర్గంధం మధ్య నడవాల్సిన పరిస్థితి. మున్సిపాలిటీ నిధులను అధికార పార్టీ నాయకులు దుర్వినియోగం చేస్తున్నారు. సరిగా మంచినీరు కూడా ఇచ్చే పరిస్థితి కూడా లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మైదుకూరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. వైసిపి చేతగాని పాలన కారణంగా వివిధ మున్సి పాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్ల డానికి కూడా నిధుల్లేవు. అభివృద్ధి చేత గాని జగన్ వివిధరకాల పన్నులతో ప్రజ ల నడ్డివిరుస్తున్నారు. గత టిడిపి ప్రభు త్వంలో రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల ఎల్ఇడి లైట్లు ఏర్పాటుచేశాం.డ్రైనేజీలు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి, పట్టణాలను తీర్చిదిద్దుతాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



## కిడ్నీ బాధితులకోసం డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే కిడ్నీవ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అధునాతన వైద్యసౌకర్యాలతో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం మైదుకూరులో శ్రీనివాసనగర్ లో నియోడజకవర్గంలోని కిడ్నీ బాధితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మైదుకూరు, పరిసరాల్లో కిడ్నీ వ్యాధి బాధితులు అధికంగా ఉన్నాము. సరైన వైద్యసదుపాయం అందుబాటులోద లేక పోవడంతో వ్యయప్రయాసలకోర్చి దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక సాయం మందులకు కూడా సరిపోవడం లేదు. కిడ్నీ బాధితులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేయాలి. కిడ్నీ వ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. పట్టణ ప్రాంత బాధితులకు చిరు వ్యాపారాలకు స్థలాలు కేటాయించాలి. కిడ్నీ బాధితుల పిల్లలకు ఉచిత విద్య అం దించి ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సాను కూలంగా స్పందించారు. సురక్షితమైన తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం కావడంవల్లే కిడ్నీ రోగులు పెరుగుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద దాదాపు రూ.1200 కోట్లు పెండింగ్ లో ఉంచడంతో ప్రైవేటు వైద్యశాలల్లో వైద్యం అందిం చేందుకు నిరాకరిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు చేపడతాం. కిడ్నీవ్యాధి బాధితులకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం, మందులు అందించేలా ఏర్పాట్లు చేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## మైదుకూరులో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక మైదుకూరులో ఉల్లికొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి రైతులను ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మైదుకూరు బాబా గుడి వద్ద నియోజకవర్గ ఉల్లి రైతులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా నియోజకవర్గంలో పండించే విదేశీరకం కె.పి.ఉల్లి పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి. కె.పి.రకం ఉల్లి ఎకరా పంటకు 15 నుండి 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోంది. లక్ష రూపాయలు ఖర్చవుతుంది. క్వింటాకు రూ.10వేలు ఇస్తేనే గిట్టుబాటు అవుతుంది. మైదుకూరులో ఆగష్టు నెలలో ఉల్లి కొనుగోలు కేంద్రం పెట్టి కొనుగోలు చేయాలి. దళారులు పంట కొనుగోలు చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఉల్లి రైతులకు న్యాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో మొట్టమొదటి బాధితులు రైతులే. ఎన్నికల సమయంలో రూ.3.500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తానన్న జగన్, అధికారంలోకి వచ్చాక ముఖం చాటేశారు. జగన్ మాయమాటలను నమ్మిన రైతులను నట్టేట ముంచేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, దళారీల దోపిడీ బారినుంచి కాపాడతాం. ఉల్లి రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందజేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఒక్క ఛాన్స్ ఇస్తే ప్యాలెస్ లో పడుకున్నాడు

(మొదటి పేజీ తరువాయి)



టీడీపీ అంటే తెలుగు వారి ఆత్మగౌరవం. వైసిపి ది దున్నపోతు ప్రభుత్వం. టీడీపి ది సంక్షేమ ప్రభుత్వం. ప్యాలస్ పిల్లికి దమ్ము, ధైర్యం ఉంటే పరదాలు లేకుండా నాలా ప్రజల్లో తిరగాలి. పరదాలు లేకపోతే ప్యాలస్ పిల్లికి పులుసు కారిపోవడం ఖాయం. ఒక్క రోజు పరదాలు లేకుండా వెళితే ప్యాలస్ పిల్లిపై ఏం పడతాయో గెస్ చెయ్యండి. కోడిగుడ్లు, టొమాటోలు, చెత్త , చెదారం అన్నీ ప్యాలస్ పిల్లిపై పడతాయి. అందుకే పరదాల మధ్య పర్యటించి పారిపోతాడు. ధైర్యంగా ఒక్క రోజు జనాల్లో తిరగలేని బ్రతుకు ప్యాలస్ పిల్లిది. నేను మరో సారి చెబుతున్నా సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర. ప్రొద్దుటూరు లో చూసింది ట్రైలర్ మాత్రమే నేను చిటికేస్తే గుడ్డు విసిరిన వాడు కనిపించే వాడు కాదు. నాకు మా నాన్న అంత ఓపిక అసలు లేదు. అడ్డుకుంటాం అంటూ ఎవడైనా వస్తే దబిడి దిబిడే అని లోకేష్ హెచ్చరించారు. యువగళం. మనగళం. ప్రజాబలం. యువగళం దెబ్బకి ప్యాలస్ పిల్లి భయపడింది. కడప గడ్డపై యువగళం ప్రభంజనం చూసి ప్యాలస్ పిల్లికి నిద్ర పట్టడం లేదు. వైసిపి పార్టీ గుర్తు మారింది. ఫ్యాన్ కాదు కోడి గుడ్డు. నా పై ప్యాలస్ పిల్లి కోడిగుడ్లు వేయించాడు. క్లైమోర్ మైన్లకే భయపడని ఫ్యామిలీ మాది, నీ తొక్కలో కోడి గుడ్డుకు భయపడతామా? కోడి గుడ్డు వేసిన సైకో గాళ్ళకి మనవాళ్లు మొహం మీద ఆమ్లెట్ వేసి పంపారు. సైకోస చీకట్లో కోడిగుడ్లు విసరడం కాదు దమ్ముంటే నేరుగా వచ్చి నిలబడండి. పసుపు సైన్యం పవర్ ఏంటో చూపిస్తాం. మైదుకూరు మాస్ జాతర అదిరిపోయింది. ఎంతో మహిమగల మాధవరాయుడు ఆలయం ఉన్న పుణ్య భూమి మైదుకూరు. పేరులోనే కాదు తెలివైన ప్రజలు ఉన్న ప్రాంతం మైదుకూరు. కాల జ్ఞానం రాసిన బ్రహ్మంగారు నడిచిన గొప్ప నేల మైదుకూరు. ఎంతో చరిత్ర ఉన్న ఆధ్యాత్మిక నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమని పేర్కొన్నారు. జగన్ పాము కంటే ప్రమాదం. పాము తన పిల్లల్ని తానే తింటుంది. జగన్ కూడా పాము లాగే సొంత కుటుంబ సభ్యుల్ని, పార్టీ నాయకుల్ని కూడా మింగేస్తున్నాడు. సొంత బాబాయ్ వివేకా గారిని అత్యంత కిరాతకంగా జగన్, అవినాష్ కలిసి చంపేసారని ఆరోపించారు. ఏకంగా సొంత చెల్లే రహస్య సాక్షిగా మారింది. ఇప్పుడు ఆ కేసు నుండి బయటపడటానికి విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డిని బలి ఇచ్చాడు. ఢిల్లీ లిక్కర్ స్కాం దెబ్బకి బాబాయ్ మర్డర్ కేసు వీక్ అయ్యింది. పోయిన ఎన్నికల్లో సాయం చేసిన కేసీఆర్ గారికి టోపీ పెట్టాడు జగన్. అవినాష్ రెడ్డి, భారతి రెడ్డిని కాపాడటానికి కవిత గారిని బలి ఇస్తున్నాడు అనేది ఢిల్లీ టాక్. ఆఖరికి బాబాయ్ మర్డర్ ని కూడా క్విడ్ ప్రో కో కి వాడుకున్నాడు జగన్. నిన్న హడావిడిగా మన వాళ్లు పరిగెత్తుకుంటూ వచ్చి సార్ స్పెషల్ స్టేటస్ వచ్చింది అన్నారు? జగన్ ఢిల్లీ వెళ్ళింది బాబాయ్ మర్డర్ కేసు లో అరెస్ట్ చెయ్యొద్దు అని కాళ్లు పట్టుకోవడానికి కదా. ప్రత్యేకహోదా ఎప్పుడు వచ్చింది అని అడిగా. ఆ ప్రత్యేకహోదా కాదు సార్ వివేకా మర్డర్ కేసులో అరెస్ట్ అయిన వైఎస్. భాస్కర్ రెడ్డి ని ప్రత్యేకహోదా వచ్చింది సార్ అన్నారు. చంచల్ గూడా జైల్లో భాస్కర్ రెడ్డి స్పెషల్ స్టేటస్ ఖైదీ అంట. జగన్ కి అసలు రాయలసీమ పౌరుషమే లేదు స్పెషల్ స్టేటస్ ఎలా వస్తుంది? నువ్వు ఎన్ని స్కెచ్ లు వేసినా నిజం ఆగదు జగన్. కడప గడ్డపై నిలబడి అడుగుతున్నా. హూ కిల్డ్ బాబాయ్.హూ కిల్డ్ బాబాయ్? జగన్ అండ్ అవినాష్ కిల్డ్ బాబాయ్. నీ సొంత జిల్లా ప్రజలు చెబుతున్నారు అది జగనాసుర రక్త చరిత్ర అని లోకేష్ పేర్కొన్నారు.

## కడప అభివృద్ధిపై బహిరంగ చర్చకు రండి

జగన్ పదే పదే కడప బిడ్డని అంటాడు. పులివెందుల బస్ స్టాండ్ కట్టడానికి నాలుగేళ్లు పట్టింది. జిల్లాకి నువ్వు చేసింది ఏమైనా ఉంటే ప్రెస్ మీట్ పెట్టి చెప్పే దమ్ముందా? సత్తా ఉందా? కడపకి ఏం చేసామో చెప్పే దమ్ము నాకుంది. ఏ సెంటర్ కి వస్తావో రా, కడపకు నువ్వు ఎం చేసావో మేము ఏం చేసామో చర్చించుకుందాం అని లోకేష్ సవాల్ విసిరారు. నువ్వు కడప బిడ్డవి కాదు కడపకి పట్టిన శని. కడప జిల్లాకి నువ్వు ఇచ్చిన ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నావా? ఎన్నికలకు ఆరు నెలల ముందు కొబ్బరికాయ కొడితే సినిమా అన్నావ్. నువ్వు కొబ్బరి కాయలు కొట్టి నాలుగేళ్లు అవుతుంది, నువ్వు పీకింది ఏంటి? కడప జిల్లాకి జగన్ చేసింది ఘరానా మోసం. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏం అయ్యింది? అన్నమయ్య బాధితులకు న్యాయం ఎప్పుడు చేస్తావ్? టిడిపి హయాంలో కడప జిల్లాల్లో ప్రాజెక్టులు కడితే...జగన్ హయాంలో ప్రాజెక్టులు పడగొట్టాడు. సొంత జిల్లా కి ఉపయోగపడని చెత్త సీఎం జగన్. నేను వచ్చి నిలదీసిన తరువాత దున్నపోతు ప్రభుత్వం నిద్రలేచింది. నిన్న హడావిడి గా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తాం అంటూ అధికారులు హడావిడి మొదలుపెట్టారు. అది యువగళం పవర్. నాలుగేళ్లు పసుపు రైతుల వద్ద పసుపు కొనలేదు. ఇప్పుడు నేను జిల్లాలో తిరుగుతున్నాను అని హడావిడిగా పసుపు కొంటాం అంటూ బయలుదేరారు. అది యువగళం దెబ్బ అని చెప్పారు.

## జగన్ కు ఆ జబ్బు ఉంది

జగన్ కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సిండ్రోమ్ తో జగన్ బాధపడుతున్నాడు అని లోకేష్ ఆరోపించారు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు అబద్ధాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సిండ్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్ధం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సిండ్రోమ్ వలన జగన్ అబద్ధాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు అని విమర్శించారు.

## దుర్మార్గపు పాలకుడు జగన్

ఒకప్పుడు కేరళని పాలించిన కొంతమంది రాజులు రొమ్ము పన్ను వేసారు. జగన్ అంతకంటే దుర్మార్గమైన పాలకుడు అని ధ్వజమెత్తారు. రొమ్ము పన్ను పేరు ములకరం. జగన్ పన్నుపేరు జే ట్యాక్స్. రొమ్ముపై పన్ను వేసింది మార్తాండ వర్మ అయితే చెత్త పై కూడా పన్నేసిన సైకో జగన్. పేదల ఏడుపులు ఆయనకి ఆనందాన్ని ఇస్తాయి, అందుకే విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది. త్వరలోనే వాలంటీర్ వాను మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. ప్రతి దానిపై తన బొమ్మ వేసుకునే జగన్ కరెంట్ బిల్లు మీద, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా బొమ్మ ఎందుకు వేసుకోవడం లేదు? రాజు మార్తాండ వర్మ పై పోరాడిన మహిళ పేరు నంగేలి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి మహిళా వీర మహిళ నంగేలిని ఆదర్శంగా తీసుకోని జగన్ ప్రభుత్వంపై పోరాడాలి, అప్పుడే జే ట్యాక్స్ తగ్గుతుంది అని పిలుపునిచ్చారు.

## సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన జగన్

జగన్ ది రాక్షస మనస్తత్వం. ఎవరైనా సీఎం అయితే ప్రజలకు ఇంకా ఏమి చెయ్యాలి అని ఆలోచిస్తారు. జగన్ మాత్రం ఉన్న సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. అన్న క్యాంటీన్ రద్దు, పండుగ కానుక రద్దు, పెళ్లి కానుక రద్దు, చంద్రన్న భీమా రద్దు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు, ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు, 6 లక్షల పెన్షన్లు రద్దు, డ్రిప్ ఇరిగేషన్ రద్దు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన సిఎం జగన్ అని లోకేష్ విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రన్న మహానాడులో మ్యానిఫెస్టో ప్రకటించగానే తాడేపల్లి ప్యాలస్ లో భూకంపం వచ్చింది. ప్యాలస్ పిల్లి జడుసుకుంది. యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలు చూశాకే మినీ మ్యానిఫెస్టో ప్రకటించాం. కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. నిత్యావసర సరుకుల ధరలు, పన్నుల పెంపు తో బ్రతుకు భారం గా మారిన మహిళల కష్టాలు నేను చూసాను. నా అక్క చెల్లెమ్మల కన్నీళ్లు తుడిచే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రజల కష్టాలు చూశాకే చంద్రన్న మహానాడులో మినీ మ్యానిఫెస్టో ప్రకటించారు. మహాశక్తి పథకం కింద, ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన మహిళలకు, నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. తల్లికి వందనం, ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. దీపం పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచిత ప్రయాణం. జగన్ మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచితే.మీ అన్న చంద్రన్న టికెట్ లేకుండా చెయ్యబోతున్నారు అని లోకేష్ వివరించారు.

IXలో



# ఒక్క ఛాన్స్ ఇస్తే ప్యాలెస్ లో పడుకున్నాడు

( VIII వ పేజి తరువాయి)

### నిరుద్యోగులకు యువగళం భృతి ఇస్తాం

ఉద్యోగాలు ఇస్తానని యువతను చీట్ చేసాడు జగన్ అని లోకేష్ విమర్శించారు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు దొరకని దిక్కుమాలిన పరిస్థితి జగన్ పాలనలో ఉంది. నకిలీ విత్తనాలు, గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఉద్యోగస్తులు, పోలీసులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. ఒకటో తారీఖున జీతం, మీ బకాయిలు తీర్చేది టిడిపి ప్రభుత్వమే. టిడిపి హయాంలో ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం తో చర్చలు జరిపేవారు. ఇప్పుడు ఏకంగా జగన్ ఉద్యోగ సంఘాల నేతల్నే అరెస్ట్ చేసి జైలుకి పంపుతున్నాడు అని ఆరోపించారు.

### బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తాం

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని లోకేష్ వెల్లడించారు. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని కిరాతకంగా చంపారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా... ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా? నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టీడిపి మాత్రమేనని చెప్పారు.

### కబ్జా కింగ్ గా మారిన రఘురామిరెడ్డి

మైదుకూరులో మ్యాజిక్ చేస్తారని రఘురామిరెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించారు. మైదుకూరు ఏమైనా మారిందా? అని లోకేష్ ప్రశ్నించారు. ఒక్క అడుగు ముందుకు వెయ్యలేదు. ఒక్క అభివృద్ది కార్యక్రమం జరగలేదు. ఆయన మైదుకూరు ని భూకబ్జాలు, కమిషన్లు, ఇసుక దందా కి కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చారు. ఆయన బాధితులు కోర్టులో కేసులు వేసారు. కొంత మంది పాదయాత్రలు కూడా చేసారు. దువ్వూరు మండలం చింతకుంటలో సర్వే నెంబర్ 1396-2 లో 80 ఎకరాల భూమిని ఎమ్మెల్యే ఆయన అనుచరులు కలిసి లేపేశారు. బాధితులు పాదయాత్రకు చేస్తుంటే న్యాయం చేస్తామని నమ్మించి పాదయాత్ర ఆపేసారు పోలీసులు. ఈ రోజు వరకూ వారికి న్యాయం జరగలేదు. దువ్వూరు మండలం ఎర్రబెల్లి కి చెందిన అక్బర్ బాషాకి చెందిన భూమిని దొంగ పాత్రలతో సృష్టించి ఆక్రమించేశారు. ఈయన సెల్ఫీ వీడియోతో ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డారు. నేటికి న్యాయం జరగలేదు. దువ్వూరు మండలం ఎర్రబల్లె కు చెందిన పాశం లక్ష్మీ నరసింహకు చెందిన సర్వే 612 లో రెండు ఎకరాల విస్తీర్ణాన్ని ఎమ్మెల్యే బావమర్ది నారాయణరెడ్డి పేరు మీద తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేశారు. బాధితుడికి అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చినా ఇప్పటి వరకూ ఆ భూమి బాధితుడికి ఇవ్వలేదు. కాజీపేట మండలంలో భీమటం, మైదుకూరు, చాపాడు మండలంలో అసైన్మెంట్ కమిటీ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా భూములు కొట్టేయడానికి స్కెచ్ వేసారు ఎమ్మెల్యే.రాజోలి ఆనకట్ట ఎత్తిపోతల పథకం తదితర పనులకు దక్కించుకున్న కాంట్రాక్టర్ల నుంచి భారీగా కమిషన్లు దండుకున్నారు . సిసి రోడ్లు, డ్రైనేజ్ ఇలా ఏ అభివృద్ధి కార్యక్రమం చెయ్యాలి అన్నా కప్పం కట్టాల్సిందే. ఆఖరికి బిల్లులు ఆపి మరీ కమిషన్ వసూలు చేస్తారు అని హెచ్చరించారు.

### రిజర్వ్ ఫారెస్ట్ ను కూడా ఆక్రమించిన ఘనుడు

ఆఖరికి రిజర్వ్ ఫారెస్ట్ ల్యాండ్ కూడా ఆక్రమించుకున్నారు ఎమ్మెల్యే అని లోకేష్ ధ్వజమెత్తారు. నంద్యాల పేట గ్రామంలో సర్వే నెంబరు 506బి లో 104 ఎకరాల భూమి అక్రమంగా ఆక్రమించి ఇనుప కంచె వేసారు. కోర్టు ఆర్డర్ ప్రకారం 6 నెలల లోపు భూమిని హ్యాండోవర్ చేసుకోమని చెప్పినా అధికారులు హ్యాండోవర్ చేసుకోలేదు. చాపాడు మండలం వెదురూరులో 12 ఎకరాల్లో ఇసుక తవ్వకానికి అనుమతులు ఇచ్చారు. కానీ వైసిపి నేతలు వందల ఎకరాల్లో ఇసుక తవ్వేసారు. అక్రమార్కుల పై చర్యలు తీసుకొని, రికవరీ చెయ్యమని కోర్టు ఆదేశాలు జారీ చేసినా ఈ రోజు వరకూ యాక్షన్ నిల్లు. కుందు నదిని ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కలిసి ఇసుక దోపిడీ చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని మున్సిపాలిటీలో ఎన్నికల్లో 12 వార్డులు గెలుచుకున్న టిడిపి కౌన్సిలర్లను ఇబ్బంది పెట్టి అధికారం దక్కించుకున్నారు. అంతేకాక పోరాడిన పుట్టా సుధాకర్ యాదవ్ గారిపై అక్రమ కేసులు పెట్టారు. అధికారంలోకి రాగానే చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించిన అధికారుల పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### మైదుకూరుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

పాదయాత్ర లో భాగంగా మైదుకూరుకి అనేక హామీలు ఇచ్చాడు జగన్. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, తెలుగు గంగ కాలువ, కె.సి.కెనాల్, నిప్పులవాగు కాలువల సామర్థ్యాన్నిపెంచుతా అన్నాడు. పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తా అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు అని లోకేష్ పేర్కొన్నారు. టిడిపి హయాంలో మైదుకూరు కి మహర్దశ పట్టింది. సాగు,తాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజ్ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది టిడిపి. నియోజకవర్గం లో కాలేజీలు, కమ్యూనిటీ భవనాలు కట్టింది టిడిపి. కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని భారీ మెజారిటీ తో గెలిపించండి. మైదుకూరు లో పెండింగ్ పనులు అన్ని పూర్తి చేస్తాం. పసుపు, కెపి ఉల్లి, వరి, పత్తి రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. మైదుకూరు మున్సిపాలిటీని అభివృద్ధి చెయ్యడంతో పాటు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో పేదలకు టిడ్కో ఇళ్లు నిర్మిస్తాం. మైదుకూరు కి అభివృద్ధి ని పరిచయం చేస్తాం. టిడిపి నాయకులు, కార్యకర్తల పై కేసులు పెట్టి వేధించిన వారిని విడిచిపెట్టను, మైదుకూరు లో ఉన్నా మలేషియా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా, కార్యకర్తల్ని కాపాడుకునే బాధ్యత నాది అని లోకేష్ హామీ ఇచ్చారు.



# రైతు సంక్షేమ కార్యక్రమాలన్నీ పునరుద్ధరిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

గత టీడిపీ ప్రభుత్వంలో రైతులకు అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం భూమయ్యపల్లె గ్రామ రైతులు నారా లోకేష్ ను కలిసి సమస్యల గురించి విన్నవించారు. మా గ్రామంలో అధికశాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాం. గత నాలుగేళ్లుగా ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయి. నకిలీ విత్తనాలు, పురుగుమందుల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం. గతంలో రైతులకు ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు సబ్సిడీపై ఇచ్చేవారు. ఇప్పుడు అవేమీ లేవు. గతంలో ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా బోర్లు మంజూరు చేయగా, ఇప్పుడు ఇవ్వడం లేదు. టీడీపీ పాలనలో హార్టీకల్చర్ కు సబ్సిడీపై డ్రిప్ ఇచ్చేవారు.



నేడు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వ్యవసాయరంగంపై అవగాహన లేని జగన్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు భరోసా కేంద్రాలను రైతు దగా కేంద్రాలుగా మారిపోయాయి, అవి రైతులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. వైసీపీ నాయకులే కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీవిత్తనాలు, ఎరువుల మాఫియాను పెంచి పోషిస్తున్నారు. టీడిపి అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మే వారిని ఉక్కుపాదం మోపుతాం. రైతుల కష్టాలను తెలుసుకున్న చంద్రబాబు ప్రతిఏటా రైతులకు రూ.20వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని మహానాడులో ప్రకటించారు. రైతులకు గతంలో మాదిరిగా 90శాతం సబ్సిడీపై రైతులకు డ్రిప్ పరికరాలు అందిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ శకపురుషునికి 'డెట్రాయిట్' శతజయంతి నీరాజనం!






అన్న ఎన్టీఆర్' వీరాభిమానులకు నిలయమైన డిట్రాయిట్‌లో తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు తెర కృష్ణుడు, వెండి తెర రాముడు, తెలుగింటి 'అన్నగారు' నందమూరి తారక రామారావు గారి శత జయంతి వేడుక అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని 'డిట్రాయిట్ గళం' గా పిలవబడే 'ఉదయ్ చాపలమడుగు' ఆసాంతం ఎంతో ఉల్లాసంగా నడిపించారు. రాజకీయాలకు అతీతంగా, ఒక తెలుగు నాయకుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటిన 'ఎన్టీఆర్'ను స్మరించుకునే ఈ కార్యక్రమానికి 'అన్న ఎన్టీఆర్' ముద్దుల మనుమరాలు 'శ్రీమతి సుహాసిని నందమూరి', ప్రముఖ గీత రచయిత, కవి, అవధాని 'జొన్నవిత్తుల', 'అన్న ఎన్టీఆర్' వీరాభిమాని, దర్శకుడు 'వై వి ఎస్ చౌదరి' ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 'శ్రీమతి సుహాసిని నందమూరి' ప్రసంగిస్తూ, చిన్నప్పుడు కుటుంబంలో అందరితోనూ 'ఎన్టీఆర్' ఎంతో సరదాగా గడిపేవారని చెప్పారు. తన తండ్రి 'హరికృష్ణ' వెంట అనేక సార్లు తాను తాత 'ఎన్టీఆర్' వద్దకు వెళ్లినట్టు చెప్పారు. తనకు, తాత గారి స్మృతులు ఇప్పటికీ గుర్తున్నాయని, ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నానని తెలిపారు. కవి, అవధాని 'జొన్నవిత్తుల' మాట్లాడుతూ, 'అన్నఎన్టీఆర్'ను తాను చాలా దగ్గరగా చూశానని చెప్పారు. తాను అవధాని కార్యక్రమాలు చేసిన సమయంలో ఓ సందర్భంలో 'అన్నగారు' స్వయంగా తనకు ప్రశ్నలు ఇచ్చి పూరించమని చెప్పారని అన్నా రు. తెలుగు భాష అన్నా, యాస అన్నా, 'అన్నఎన్టీఆర్' గారికి ప్రాణంతో సమానమని తెలిపారు. 'అన్న ఎన్టీఆర్' వీరాభిమాని,దర్శకుడు' వై వి ఎస్ చౌదరి' మాట్లాడుతూ, పేదలకు ఏదైనా చేయాలని నిత్యం పరితపించే వారని. ఆయన ఎక్కడున్నా, పేదలు, రాష్ట్రం, తెలుగువారి గురించే ఆలోచించే వారన్నారు. ఆయన దర్శకత్వం వహిం చిన సినిమాల్లో ముఖ్యంగా పౌరాణిక సినిమాల్లో తెలుగు భాషకు పట్టాభిషేకం చేశారని వివరించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా 'డాక్టర్ హనుమయ్య బండ్ల', 'డాక్టర్ హరినాథ్ పోలిచెర్ల', 'బసవేంద్ర సూరపనేని' పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇక, ఈ కార్యక్రమంలో 9 ఏళ్ల బాలుడు, 11 ఏళ్ల బాలికలు స్కూల్‌లో అందించిన 'ఎన్టీఆర్' పై రూపొందించిన ప్రాజెక్టు రిపోర్టును ప్రదర్శించారు. రాత్రి 11 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో భారీ సంఖ్యలో 'ఎన్టీఆర్' అభిమానులు, డెట్రాయిట్ పుర ప్రముఖులంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 'సురేష్ పుట్టగుంట' సమ న్వయ పరచగా, ఫహద్, సునీల్ పాంట్రా, మనోరమ గొంధి, సీత కావూరి, జో పెద్దిబోయిన, కిరణ్ దుగ్గిరాల, ఉమా, మురళి గింజపల్లి నిర్వాహక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.

# లండన్‌లో ఎన్ఆర్ఐ టిడిపి యూకే ఆధ్వర్యంలో వైభవంగా శకపురుషుని జయంతి వేడుకలు





తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు నేలని లండన్లో ఆవిష్కరింప చేసినట్లుంది. ఎన్టీఆర్ ఆశయాలు,ఆలోచనల్ని నేటి తరానికి పరిచయం చేస్తూ, ఆయన స్ఫూర్తితో నేటి తరం మరిన్ని విజయాల్ని అందుకునే లా ప్రజల్లో చైతన్యం నింపటం కోసం ఎన్ఆర్ ఐ టీడిపి యూకే చేపడుతున్న, చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికని ఈ సందర్భంగా పంచుకున్నారు. అన్నగారు ఇచ్చిన ఆత్మ గౌరవం నుంచి చంద్రబాబు నింపిన ఆత్మ విశ్వాసం వరకు తెలుగుజాతి ప్రస్థానం మీద చేసిన ప్రసంగాలు యువతని ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా అన్నగారి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ, 100 చదరపు అడుగుల కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పంజాబీ డోల్ నృత్యాలు, బాణా సంచా వేడుకలు .శత జయంతికి సూచికగా 100 ఎన్టీఆర్ ఆకారంలో అభిమానులు చేసిన మానవహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై 288 మంది మృతి చెంది 900 మంది వరకు గాయపడటం చాలా బాధకరం

- వేపాడు చిరంజీవిరావు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ

## రైలు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కోండ్రు



ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 288 మంది మృతి చెంది 900 మంది వరకు గాయపడటం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు. ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు.మృతులు, క్షతగాత్రుల్లో రాష్ట్రానికి చెందిన వ్యక్తులు ఎవరైనా ఉంటే ఏపీ ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రైళ్లు ఢీ కొన్న ఘటనతో వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపిందని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో గాయపడిన వారికి రక్తం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, మానవతా దృక్పథంతో వందలాదిమంది యువకులు సమీప ఆసుపత్రులకు వచ్చి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలవడం స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి ముందుగా చేరుకుని సహాయక చర్యలను అందజేసిన చుట్టుప్రక్కల గ్రామాల నివాసితులకు కోండ్రు కృతజ్ఞతలు తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్రం 15 లక్షలు, తీవ్రగాయాలైన వారికి 4 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి లక్షరూపాయలు చొప్పున పరిహారం అందజేయాలని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మృతిచెందిన క్షతగాత్రుల కుటుంబాలకు ఆరులక్షల ఎక్స్ గ్రేషియో అందజేసి మానవత్వాన్ని చాటుకొని కావాలని డిమాండ్ చేశారు.

## గుండె తరుక్కుపోతోంది: కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట మండల కేంద్రంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వారి నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే అతిపెద్ద ఘోర రైలు ప్రమాదము అని ఆమె తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనపై ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద వింటేనే గుండె తరుక్కుపోతోందని అన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారంతా తర్వగా కోలుకోవాలని కలియుగ శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## ఒడిస్సా రైలు ప్రమాద ఘటనలో మృతులకు పరిటాల సునీత నివాళి



ఒడిస్సా రైలు ప్రమాద ఘటనపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో సుమారు 280 మందికి పైగా చనిపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ రామగిరి మండలం వెంకటాపురంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులతో కలసి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తమ గమ్యస్థానాలకు వెళుతూ అనుకోకుండా జరిగిన ఈ సంఘటన వలన ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలిసి వేసిందన్నారు. ఒకేసారి ఇంతమంది మృతి చెందడం చాలా బాధ కలిగించిందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన నుంచి వారి కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రైలు ప్రమాద ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా రైల్వే శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రైల్వే ప్రయాణికులకు జనరల్ బోగీలను పెంచి మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

అయ్యన్న పాత్రుడు సెల్ఫీ ఛాలెంజ్



ఇది విశాఖపట్నంలో రుషికొండ కాదు.. నర్సీపట్నం ప్రాంతం, బలిఘట్టంలో ఆధ్యాత్మిక చరిత్ర కలిగి, ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వరి బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయం, బ్రహ్మానంద ఆశ్రమమునకు ఆనుకొని ఉన్న పెద్ద కొండ. ఎంతో ఆహ్లాదకరంగా, పచ్చగా ఉండే ఈకొండను రెవెన్యూ, పోలీసు అధికారుల అండదండలతో జెసిబిలతో పూర్తిగా త్రవ్వేసి లేఅవుట్లు కప్పుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ ఆక్రమ తవ్వకాలు వైసిపి నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందని అందరికీ తెలుసు. స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని, ఇటువంటి అక్రమ తవ్వకాలు చేయడం మానుకోండ్రా బాబోయ్: అయ్యన్న పాత్రుడు



కటక్‌లో గల ఎస్‌సిబి వైద్య కళాశాల, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒడిస్సా రైలు ప్రమాద బాధితులను ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాలం అశోక్‌తో కలిసి పరామర్శించిన పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి తదితరులు.



## జగన్ పాలన మీద రాష్ట్ర ప్రజలకు పూర్తిగా నమ్మకం లేదు: కోళ్ల







శృంగవరపుకోట మండలం, పోతనాపల్లి, సంతగైరమ్మ పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశానికి శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అక్కడకి వచ్చిన గ్రామ ప్రజలకు, మహిళలకు, యువతకు మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో గురించి విపులంగా వివరించారు. ఈ నాలుగేళ్ల చేతకాని జగన్మోహన్ రెడ్డి పాలన వలన రాష్ట్రంలో పరిశ్రమలు రాక, నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాలు కోసం ఇతర రాష్ట్రాలకు వలసి వెళ్లిపోతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం మీద, జగన్ పాలన మీద రాష్ట్ర ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని ఆమె అన్నారు. అనంతరం కొత్తవలస మండల కేంద్రంలో ఎన్.టీ.ఆర్. విగ్రహం వద్ద కొత్తవలస మండల తెలుగుయువత అధ్యక్షులు కర్రీ చంద్రశేఖర్ రాజు (చిన్న) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి కోళ్ల లలితకుమారి, కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ పాల్గొని, మజ్జిక పంపిణీ కార్యక్రమం, మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తి లో భాగంగా మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించినందుకు గ్రామ మహిళలతో, తెలుగుమహిళా కమిటీలతో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తవలస మండలం తెలుగుయువత నియోజకవర్గంలోని యువతకి స్ఫూర్తిగా తీసుకోవాలని, మండల తెలుగుయువతను కోళ్ల దంపతులు అభినందించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఒడిశాలో జరిగిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ప్రమాదంలో 288కి పైగా మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తుంది. మృతుల ఆత్మకు శాంతి కలగాలి

- గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

## ఒడిశాలో ప్రమాదం: రైలు రద్దు, దారి మళ్లింపు

ఒడిశాలో ఘోర ప్రమాదం నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య పలు రైళ్లను రద్దు చేయగా మరికొన్ని రైళ్లను దారి మళ్లించింది. నేడు దాదాపు 50 రైళ్లను రద్దు చేయగా.. 38 రైళ్లను దారి మళ్లించారు. హెూరా-తిరుపతి(20889), హెూరా-సికింద్రాబాద్(12703), హెూరా-హైదరాబాద్ (18045) రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్-షాలిమార్(22850), వాస్కోడగామా-షాలిమార్(18048) రైళ్లను కటక్, అంగోల్ మీదుగా దారి మళ్లించనుండగా.. చెన్నై సెంట్రల్-హౌరా(12840) ట్రైన్‌ను జరోలి మీదుగా, బెంగళూరు-గువాహటి(12509) రైలును విజయనగరం, టిట్లాగఢ్, జార్సుగుడా, టాటా మీదుగా మళ్లించనున్నారు. హౌరా-పూరీ(12837), హౌరా-బెంగళూరు(12863), హౌరా-చెన్నై మెయిల్(12839), హౌరా-సంబల్‌పూర్(20831), సంత్రగాచి-పూరీ(02837), కన్యాకుమారి-హెూరా(1266), చెన్నై సెంట్రల్-హౌరా(12842), బెంగళూరు- రైళ్లను నేడు రద్దు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ప్రయాణికుల కుటుంబసభ్యులకు సహాయం చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తెచ్చింది. విజయవాడ: 0866 2576924, రాజమండ్రి: 08832420541, సామర్లకోట: 7780741268, నెల్లూరు: 0861 2342028, ఒంగోలు: 7815909489, గూడురు: 08624 250795, ఏలూరు:0881 2232267 నెంబర్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఏపీకి చెందిన పలువురు ప్రయాణికులు కూడా ఈ ప్రమాదంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఒడిశా రైలు ప్రమాదం అత్యంత బాధాకరమైన దుర్ఘటన

- ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు -



ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత బాధాకరమైన దుర్ఘటనని టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 మందికి పైగా ప్రయాణికులకు మృతి చెందడం, 1000 మందికి పైగా ప్రయాణికులు గాయపడడం దేశ చరిత్రలోనే విచారకరం. మృతులకు నా ప్రగాఢ సంతాపం. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ, ఈ బాధను తట్టుకునే శక్తి, ధైర్యాన్ని వారికి భవవంతులు ప్రసాదించాలని కోరుకుంటున్నా. ఈ ఘటనలో ఏపీకి చెందిన వారు కూడా ఉన్నారు. కోరమండల్ ఎక్స్ ప్రెస్‌లో 178 మంది ఏపీ వాళ్లు ఉన్నారని రైల్వే అధికారులు ప్రకటించారు. ఇందులో ఉత్తరాంధ్రవాళ్లతో పాటు శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఉండొచ్చు. తెలుగుదేశం పార్టీ తరపున సహాయక చర్యల్లో పాల్గొనేందుకు టీడీపీ ఎమ్మెల్యే బెందాలం అశోక్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను పంపించడం జరిగిందన్నారు. అన్ని కోణాల్లో ఈ సంఘటనపై విచారణ జరిపి ఇందులో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు కోరారు.

## ఫిరంగిపురంలో శ్రావణ్ కుమార్ సమీక్ష సమావేశం





గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం ఫిరంగిపురం టీడీపీ కార్యాలయంలో ఫిరంగిపురం మండల బూత్ కన్వీనర్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించి, ఓటర్ లిస్ట్, హౌస్ మాప్పింగ్‌లపై సమీక్ష చేసి క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. అనంతరం లోపాలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## సత్యవేడులో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా సత్యవేడు క్లాక్ టవర్ సెంటర్ వద్ద టీడీపీ ఇంచార్జి సత్యవేడు, డా. హెలెన్, మహిళలు, బిసిలు, యువత అద్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## తెలుగు తమ్ముళ్లకు అభినందనలు తెలిపిన మాలేపాటి



కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పట్టణ శ్రేణులతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కావలి నియోజకవర్గానికి పరిశీలకులుగా వచ్చినటువంటి బొమ్మి సురేంద్రని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. కావలి పట్టణ పార్టీ శ్రేణులకు బొమ్మి సురేంద్రని పేరుపేరునా పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ వంటి అంశాలలో సంపూర్తిగా చేసినటువంటి బూత్ కన్వీనర్లకు శాలువాలు వేసి సన్మానం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా సుబ్బానాయుడు వెల్లడించారు.

## మేనిఫెస్టోతో హర్షం వ్యక్తం చేస్తు చంద్రబాబు పాలాభిషేకం



టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ బాబు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలులో మేనిఫెస్టో విడుదల చేసినా సందర్భంగా ముఖ్యంగా యువతకు నెలకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు, 20,00,000 లక్షలు ప్రవైట్ ఉద్యోగాలు ప్రకటించారు హర్షం వ్యక్తం చేస్తు తిరుపతిలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద చంద్రబాబుకి, లోకేష్ బాబుకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కంకణాల రజినీకాంత్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, నగర తెలుగు యువత అధ్యక్షుడు సందీప్, ప్రకాష్, గోపి, శీను, లోకేష్, నాగేంద్ర, తిరుమల యువత అధ్యక్షుడు రాఘువ, పార్లమెంటు యువత శ్రీనివాస్ యాదవ్, ఖాజా, శరత్, వంశీ, పవన్ కమల్, పాల్గొన్నారు.

## జగన్‌కి ప్రచార పిచ్చి తారస్థాయికి చేరింది: ముద్దరబోయిన



జగన్‌కి ప్రచార పిచ్చి తారస్థాయికి చేరిందని ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆరోపించారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ యంత్రసేవ పథకాన్ని ప్రవేశపెడుతున్న జగన్ సదరు ట్రాక్టర్లను అన్నిటిని కార్యక్రమం ప్రారంభం అయ్యే చోటికి తరలించి అక్కడి నుంచి విడుదల చేయడం వల్ల రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. జగన్ ఆ పథకాన్ని కొత్తగా ఏమి తీసుకురాలేదని గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రైతు రథం పేరుతో ఇచ్చిన పథకాన్ని దాదాపు రెండు సంవత్సరాల పాటు నిలుపుదల చేసి తర్వాత ప్రవేశపెట్టారన్నారు.

## మిషనరీ భూములను కబ్జా చేసింది జగన్ ప్రభుత్వమే



మిషనరీ భూములను కబ్జా చేసింది జగన్ ప్రభుత్వమే అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు వురుకూటి డేవిడ్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో డేవిడ్ మాట్లాడుతూ హిల్ క్రిస్ట్ బంగ్లా సి బి ఎస్ సి భూములపై త్యాగరాజు రత్నాకర్ ఎటువంటి హక్కు దారుడు కాదన్నారు. కేవలం రిసీవర్ గాని మాత్రమే ఉన్నారని అన్నారు. ఆ భూమిపై 35 సంవత్సరాలుగా వివాదాలు ఉన్నాయి అని ఇప్పటికీ కూడా కొనసాగుతూనే ఉన్నాయి ఒకవేళ ఎవరైనా లాభంలో ఎవరైనా గాని క్రయం చేస్తే వారే నష్టపోతారని చెప్పారు. లింక్ డాక్యుమెంట్స్ లేకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు ఇప్పటికీ కూడా సుప్రీంకోర్టులో స్టే ఉందన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"జగన్మోహన్ రెడ్డి హయంలో రాష్ట్ర పాలన గాడి తప్పింది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును సీఎం చేయాలి. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చేసిన టిడిపి మ్యానిఫెస్టోని ప్రజలు నమ్ముతున్నారు.
- గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే



# రైతు భరోసా పేరిట వైకాపా దగా : ప్రత్తిపాటి



చిలకలూరిపేటలోని తన నివాసంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.జగన్ కు నాలుగేళ్ల తర్వాత రైతులు గుర్తొచ్చారని. రైతు భరోసా కింద నాలుగేళ్లలో ఎక్కడైనా యంత్ర పరికరాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రకాశం, కృష్ణ జిల్లాల నుంచి పాత ట్రాక్టర్లు తీసుకొచ్చి, నిన్న గుంటూరులో షో చేశారని ఎద్దేవా చేశారు. రూ. 361 కోట్లు యంత్ర పరికరాలు రైతులకు ఇచ్చినట్లు అసత్య ప్రచారం చేస్తోందని. రూ. 185 కోట్ల రాయితీ విడుదల చేసినట్లు చెబుతున్నారని. అందులో కేంద్ర, రాష్ట్ర వాటా ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మంత్రి విడదల రజిని కూడా పంట నష్టమంటూ నవంబర్ లో హడావిడి చేశారని. ఇంతవరకూ పంట నష్ట నమోదు లేదు. రైతులకు పరిహారం ఊసే లేదని. అవినీతి మంత్రి విడదల రజిని సమాధానం చెప్పాలన్నారు. పంట నష్టపోయిన రైతులను జగన్ పూర్తిగా దగా చేశారని. గతంతో ఇవ్వాల్సిన ఇన్ పుట్ సబ్సిడీ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. సకాలంలో పంటలకు బీమా చేయాలని చంద్రబాబు అసెంబ్లీలో కింద కూర్చొని నిరసన కూడా తెలిపారని. ఇంతవరకు అతీగతి లేదని పేర్కొన్నారు. శనగలు, మొక్కజొన్నలను ఎక్కడా రైతుల నుంచి కొనుగోలు చేయలేదని. వైకాపా నేతలే తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముకుంటున్నారన్నారు. మంత్రివర్గంలో అత్యంత అవినీతి మంత్రి, విడదల రజిని అని ఆరోపించారు. రైతు బీమా నిధులను కూడా విడుదల చేయకుండా మోసం చేశారని. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎక్కడైనా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొంటున్నారా? అని ప్రశ్నించారు. సకాలంలో టార్పాలిన్ పట్టలు ఇవ్వకపోవడంతో అపార నష్టం జరిగిందని. మా ప్రభుత్వంలో రైతులకు సకాలంలో అన్నీ అందించామన్నారు. రేపు చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏరువాక కార్యక్రమం చేయబోతున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్ గ్యారెంటీకి రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వస్తున్నాయని. ప్రజలకు ఉన్నత భవిష్యత్ ఇచ్చే ఉద్దేశంతో మంచి మేనిఫెస్టో తీసుకొచ్చామన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా రేపురైతుల సమక్షంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నట్లు చెప్పారు. సీఎం జగన్ సొంత జిల్లాలోనూ యువగళం పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తోందని. లోకేశ్ యువగళం పాదయాత్ర పెనుఉప్పెనలా మారుతోందని. లోకేశ్ జోలికి వస్తే రాష్ట్రంలో జగన్ ఎక్కడా తిరిగే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. ఒడిశా రైలు ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీలో వివాదాలకు తావులేదని. అధినేత నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. పేదలు, పెత్తందార్లు అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారని. ఏడు ప్యాలెస్ లు ఉన్న జగన్. పేదవాడు ఎలా అవుతారని. దేశంలోనే అత్యంత ధనికుడు జగన్ రెడ్డేనని విమర్శించారు.

## రైలు ప్రమాదంపై కొనకళ్ల దిగ్భ్రాంతి

ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద ఘటనపై మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన ప్రయాణికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరుతూ, మృతుల కుటుంబాలకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే దుర్ఘటనకి సంబంధించి, మన కృష్ణా ప్రాంతం ప్రజలు ఎవరైనా వుంటే, వారికి సహాయం అందించడానికి కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెంబరు 08672 252572, 78934 29231 నెంబర్లు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## 'ఫిష్ లేని ఫిష్ ఆంధ్ర'

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను పరిశ్రమలను పారద్రోలుతూ ఆంధ్ర యువతను ఉద్యోగ ఉపాధి అవకాలకు దూరం చేసి ఫిష్ ఆంధ్రతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామంటూ చేపల విక్రయదార్ల పొట్టకొడుతూ తెచ్చిన ఫిష్ ఆంధ్ర మార్టులు ఫిష్ లేని ఫిష్ ఆంధ్ర మార్టులుగా తయారయ్యాయి అంటూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో పలుచోట్ల మూతపడ్డ ఫిష్ ఆంధ్ర మార్టులను రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషుతో కలిసి తెలుగుయువత బృందం పరిశీలించి సెల్ఫీతో చూపుతూ యువత ప్రజలను దగా చేస్తూ వైకాపా ప్రభుత్వం హంగు ఆర్భాటాలకు పోయి అబాసుపాలయ్యారని తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి





అయితేనే యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పూర్వవైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్, కార్యదర్శి మాచవరపు దాసు, టీఎన్టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్ , 41వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బుర్రి సురేష్, దివ్యంగుల విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరి శ్రీనివాసరావు, బుల్లా కుమార్ బాబు, ఆలా వెంకటేష్, కాటంరాజు, శశి, నవీన్, ఖాసీం పాల్గొన్నారు.

## దివ్యాంగులను మోసం చేసిన వైసీపీ

దివ్యాంగులను వైసీపీ ప్రభుత్వం, జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని, వారిని ప్రజలు క్షమించరని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అశోక్‌నగర్‌లోని టిడిపి కార్యాలయంలో శనివారం తన సొంత నిధులతో ముగ్గురికి ట్రైసైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే చిత్తశుద్ధి జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. సాక్షి ప్రతికలో అవాస్తవాలను ప్రచారం చేసుకోడానికే జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దివ్యాంగులకు జగన్మోహన్ రెడ్డి చేసినంత అన్యాయం ఎవ్వరూ చేసి ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పాడ నాగేశ్వరరావు, చలసాని రమణ, ఈశ్వర్ పేరేపి, మాదాల



చిన్నతల్లి, దోమకొండ రవికుమార్, గద్దె రమేష్, గుళ్ళపల్లి శంకర్, బావిరాజు నాని, యనమద్ది శ్రీనివాస్ ఉన్నారు.



## ప్రజాసేవ నా అదృష్టం

సైకిల్ గుర్తుగా కలిగిన తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రజలకు సేవలందిచటం నా అదృష్టం ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించడానికి కారణం సైకిల్ గుర్తు అని అన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

రైతులకు, మహిళలకు, యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ "మేనిఫెస్టోను" విడుదల చేసిన సందర్భంగా తుమ్మూరుకోటలో నియోజకవర్గ స్థాయి నేతలు మరియు మహిళలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి "పాలాభిషేకం" చేశారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపి మహిళలకు అండగా ఉంటుందని చంద్రబాబు మరోసారి నిరూపించారన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల్లోపు ఉన్న ప్రతి మహిళకు నెలకి 1500 రూపాయలు తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించడం దీనికి నిదర్శనం అన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయం సంవత్సరానికి 20000 రూపాయలు మరియు నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి మరియు నిరుద్యోగుల కోసం 20 లక్షల ఉద్యోగాలు ప్రకటించడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో బీసీలపై దాడులు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టేందుకు బీసీలకు ప్రత్యేక చట్టం తెస్తానని చెప్పటం బీసీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అన్నారు.



## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ కొనసాగుతోంది. 334వ రోజు కొండా కోటయ్య తండ్రి గురవయ్య జ్ఞాపకార్థంగా, సూరబోయిన రామలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయగా 721 మంది భోజనం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేష్ పాదయాత్రకి మంచి స్పందన వస్తుందని, ఎదో రకంగా లోకేష్ పాదయాత్రని అడ్డుకోవాలని, లోకేష్ పై కోడి గుడ్లు విసరడం వైసీపీ నిరంకుశ పాలనకు అద్దం పడుతోంది

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## యువగళం పాదయాత్రలో కాకర్ల సురేష్



యువగళం పాదయాత్రలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కర్యదర్శి నారా లోకేష్‌తో పాదాయాత్ర పాల్గొన్నారు. ఈ సమవేశంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత వైద్య సేవలు గురించి ప్రత్యేకంగా లోకేష్ ఆరా తీశారు. ఉదయగిరి నియోజకవర్గ రాజకీయాలపై లోకేష్ చర్చించి దిశ నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో ఐక్యమత్యంతో పనిచేసి నియోజకవర్గంలో టీడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.

## తవ్వా జస్వంత్‌ను పరామర్శించిన రెడ్యం



ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన తవ్వా జస్వంత్ రెడ్డి (11 సం) అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. టీడిపి ఆవిర్భావ రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పరామర్శించి, సంబంధిత వైద్యులు డాక్టర్ వినయ్ తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జస్వంత్ రెడ్డి త్వరితగతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.

## ఒడిశా రైలు ప్రమాద ఘటన చాలా బాధాకరం : బాబా ఫక్రుద్దీన్ వలి



ఒడిశా రాష్ట్రంలో కోరమండల్ రైలు ప్రమాద ఘటన చాలా బాధాకరమని జిల్లా తెలుగు దేశం పార్టి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయమే గాకుండా, వారిలో ఎవరైనా పేద కుటుంబ యజమానులు మరణించింటే, ఆ కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని బాబా ఫక్రుద్దీన్ వలి కోరారు.

## చంద్రబాబు గెలుపు కాదు లక్ష మెజారిటీయే లక్ష్యం: కంచర్ల శ్రీకాంత్



రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు కుప్పం శాసనసభ్యులు చంద్రబాబు నాయుడుకి లక్ష మెజార్టీ తీసుకురావడమే ధ్యేయంగా కార్యకర్తలు పార్టీ శ్రేణులు తమ లక్ష్యాలను ఏర్పచుకోవాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపంలో పార్టీ సమన్వయకర్తలు ఇన్చార్జిలు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచరల శ్రీకాంత్ మాట్లాడుతూ మహానాడు వేదికగా జరిగిన తీర్మానాలతో రాష్ట్ర ప్రజలు ఆమోదించే విధంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ప్రకటించారని అన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక మహిళా నేతలపై ఉందని అన్నారు. ఇందులో మహిళలకు సంబంధించి మహాశక్తి, తల్లికి వందనం, దీపం, ఆడబిడ్డ నిధి, లాంటి అంశాలు పొందుపరిచారని, అంతేకాకుండా నిరుద్యోగ యువతకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి, అన్నదాతలకు సంవత్సరానికి 20వేల రూపాయలు, ఇంటింటికి తాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, లాంటి అంశాలతో పాటు పేదవాళ్లు పేదవాళ్లు గానే మిగిలిపోకుండా ధనవంతులు కావాలని ఉద్దేశంతో పూర్ టు రిచ్ అనే పథకానికి చంద్రబాబు నాంది పలికారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని అందుకు ప్రతి కార్యకర్త, నేతలు సిద్ధంగా ఉండాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు గెలవడం లక్ష్యంగా లక్ష మెజార్టీ కి తగ్గకుండా ఆయనకు విజయాన్ని అందించేందుకు మనం కష్టపడి పని చేయాలని అన్నారు.

## చంద్రబాబు మేనిఫెస్టో చరిత్రలో నిలిచిపోతుంది: వైవిబి



రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోకి మద్దతుగా ఉయ్యూరులోని సుందరమ్మ పేట నుంచి మెయిన్ సెంటర్లోని రింగ్ వరకు భారీ తెలుగుదేశం జెండాలు చేతపట్టి వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి చంద్రబాబు నాయకత్వం, రాజేంద్రప్రసాద్ నాయకత్వం వర్ధిల్లాలని, చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో వర్ధిల్లాలని చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైవిబి మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల కోసం, రైతుల కోసం, యువత కోసం, పేద,బడుగు, బలహీన వర్గాల కోసం చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో చూస్తుంటే జగన్, వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతని ఈ మేనిఫెస్టో ద్వారా మరోసారి రుజువైందని, కేవలం ఈ మేనిఫెస్టో ఇంటర్వెల్ ముందు పార్టేనని, రేపు దసరాకి విడుదల చేయబోయే మేనిఫెస్టో వైసీపీ నాయకుల దిమ్మ తిరిగిపోయే విధంగా ఉంటుందని వైవిబి అన్నారు.

## వైసిపి నాయకుల దౌర్జన్యాలను అరికట్టాలి: దారు నాయక్



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం దారునాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దారు నాయక్ మాట్లాడుతూ వైసిపి 4గేళ్ళ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రొద్దుటూరు లో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పై కోడి గుడ్లు విసరడం వైసీపీ నిరంకుశ పాలనకు అద్దం పడుతోంద న్నారు. లోకేష్ పాదయాత్రకి మంచి స్పందన వస్తుందని, ఎదో రకంగా లోకేష్ పాదయాత్రని అడ్డుకోవాలని వైసిపి నాయకులు చూస్తున్నారన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు గెలవటం, అదేవిధంగా మహానాడులో తెదేపా మేనిఫెస్టో పై ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక వైసిపి నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేయటం చేతగాక, ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడుతున్నారు. గతంలో ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేదన్న ముఖ్యమంత్రి జగన్, ఇప్పుడు అదే పోలీసులతో రాష్ట్రంలో అరాచకం చేపిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, స్పీకర్ తమ్మినేని సీతారాం బాధితగల పదవిలో ఉండి, మాజీ ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ప్రభుత్వం సుమోటోగా తీసుకోని అతని పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా పోదలకూరులో బైక్ ర్యాలీ!



తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ యువ నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా పొదలకూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు గేట్ సెంటర్ నుంచి అల్లీపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డికు జన్మదిన శు భాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిను శాసన సభ్యులుగా గెలిపించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, జమీర్ బాషా, సందీప్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



> ఖబడ్దార్ జగన్ నీవు నీకుటిల ప్రయత్నాలతో లోకేష్ బాబు యువగళం పాదయాత్రను అడ్డుకోలేవు యువత. ప్రజాబలంతో ముందుకెళుతున్న తీరు చూసి ఓర్వలేక వైసిపి ఆగడాలకు భయపడే ప్రసక్తేలేదు
>
> – గొల్ల నరసింహయాదవ్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు

## జగన్ ఖబడ్దార్: గొల్ల నరసింహయాదవ్



ప్రారంభం నాటి నుండి రాయలసీమలో దిగ్విజయంగా కొనసాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర కడపజిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సైకో జగన్ అనుచరులైన వైసిపి ముష్కరులు కోడిగ్రుడ్లతో నారాలోకేష్‌పై దాడిచేయ డాన్ని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ తీవ్రంగా ఖండించారు. ఖబడ్దార్ జగన్ నీవు నీకుటిల ప్రయత్నాలతో మా లోకేష్ బాబు యువగళం పాదయాత్రను అడ్డుకోలేవు యువతతో పాటు ప్రజాబలంతో ముందుకెళుతున్న తీరు చూసి ఓర్వలేక వైసిపి కిరాయి గూండాల ఆగడాలకు భయపడేప్రసక్తేలేదు .ఇప్పటికే ఎన్నో సార్లు మీరు ఆటంకాలు సృష్టించి నా మేము మాకార్యకర్తలు సహనంతో వున్నాము ఇక ఏమాత్రం ఉపేక్షించేది లేదు మానాయకుడు చంద్రబాబుగారు ఆదేశాలకు కట్టుబడివున్న మమ్మల్ని రెచ్చగొట్టకండి లోకేష్ బాబుకుఇకపై ఏదైనా హానికితలపెడితే రాష్ట్ర ప్రజలు మీకు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నాము.

## బిసిలకు పెద్ద పీట వేసిన చంద్రబాబుకు కృతజ్ఞతలు: గోగుల



రాష్ట్రంలోని బిసిలకు అండగా నిలుస్తూ బిసిల పార్టీగా టిడిపికి చరిత్రలో స్థిరమైన స్థానం లభిస్తుందని వేంపల్లె మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గోగుల మల్లికార్జున పేర్కొన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో, రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు నందు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం ఎంతో హర్షించదగ్గదని వెల్లడించారు. గతంలో చంద్రబాబు పాలనలో బీసీలు అభివృద్ధి చెందారని, బిసిల సంక్షేమాభివృద్ధికీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందన్నారు. బీసీలకు రక్షణ చట్టం ద్వారా బడుగులు మరింత ముందుకు వెళ్లడానికి అవకాశం కలుగుతుందని, అందుకు ఈ చట్టాన్ని ప్రతిపాదించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు: తిప్పేస్వామి



చంద్రబాబు చిత్రపటానికి పలాభిషేకం చేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు . పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడులో ఆ పార్టీ అధినేత చంద్రబాబు కీలక ప్రకటనలు చేశారు. 2024లో రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే లక్ష్యంతో భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రకటించారు. అందులో ముఖ్యంగా మినీ మేనిఫెస్టోలో ఆరు కీలక పథకాలను వెల్లడించారు. ఇందులో భాగంగా నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు టీడీపీ పెద్దపీట వేసిందన్నారు. దీనికి తోడు తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి కూడా అండగా ఉన్న బీసీలకు కూడా ఈ మ్యానిఫెస్టోలో స్థానం కల్పించారు. 3 సిలిండర్లు ఫ్రీ, మహిళలకు జిల్లాల పరిధిలో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని ప్రకటించారు. నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగభృతి అందిస్తామని చంద్రబాబు కీలక హామీ ఇచ్చారు.మినీ మేనిఫెస్టోను ప్రకటించిన చంద్రబాబు చిత్ర పటానికి పాలభి షేకం చేశారు.

## ఎస్ఆర్ఐటి కళాశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టండి



బుక్కరాయసముద్రం మండలంలోని ఎస్ఆర్ఐటీ కళాశాలలో గత రెండు రోజులు క్రితం ఫుడ్ పాయిజన్ జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కళాశాల గేటు ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఫుడ్ పాయిజన్ సంఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి: పుత్తా



చెన్నూరులో జరిగే టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కోరారు. కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారన్నారు. అలాగే చెన్నూరులో జరిగే యువగలం పాదయాత్రలో ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు చూసుకోవాలి, ఇప్పుడు జరిగే అవినీతి అక్రమాలను అరికడితే మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలు నెరవేర్చడం పెద్ద కష్టమేమీ కాదు అని పుత్తా నరసింహా రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు



కుప్పం పట్టణంలోని రాములు గుడిలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని నవగ్రహ దేవతలకు వేద పండితులు పూజలు చేసి ఎమ్మెల్సీ కంచెర్లకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కుప్పం ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు ఎమ్మెల్సీ కంచెర్ల కోరారు.

## కోరమండల్ ప్రమాదం బాధాకరం: శంకర్ యాదవ్



భారతదేశ చరిత్రలో నిన్న అత్యంత దుర్దినం, ఒడిశాలో నిన్న రాత్రి జరిగిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైల్లు ప్రమాదంలో 288కి పైగా మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తుందని తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, శంకర్ యాదవ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## పల్లె పల్లెకు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ఆరోగ్యమే మహాభాగ్యం



హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతోప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో లక్ష్యంగా ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా హిందూపురం మండలం జిరేపల్లి పంచాయితీ చిన్నగుడ్డంపల్లిలో ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి తిమ్మారెడ్డి జైరామప్ప రంగప్ప క్రిష్టప్ప నరసన్న అంజినప్ప రామాంజినేయులు లింగప్ప, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సవితమ్మ ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్




పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ అన్నా క్యాంటిన్ ద్వారా 5 రూపాయలకే భోజనం ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమంచి మాజీ సర్పంచ్ సోము మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, మారుతి ప్రసాద్ , ఐ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి మంజునాథ్, వాసుదేవరెడ్డి, సానిపల్లి వెంకటేష్ , ఒబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటన గురించి తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# మినీ మేనిఫెస్టో ట్రైలర్ మాత్రమే

మే 28వ తేదీన రాజమహేంద్రవరంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం ప్రకటించిన మినీ మేనిఫెస్టో ఒక ట్రైలర్ మాత్రమేనని, ఈ మేనిఫెస్టోను చూసి వైసిపి నాయకుల గుండెల్లో గుబులు పుడుతోందని శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనేత గొంప కృష్ణ అన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గం వేపాడ మండల కేంద్రంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపించే ఆలోచనతో చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ఇప్పటికే అత్యంత ప్రజాధరణ పొందినట్లు ఆయన తెలిపారు.



చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగకారిగా ఉండే విధంగా నిపుణులతో చర్చించి, రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇదేవిధంగా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబోతున్న ఎన్నికల మేనిఫెస్టోను ఎన్నికల ముందు గ్రామస్థాయి నుండి ప్రజలకు వివరించే విధంగా ప్రణాళికను రూపొందించినట్లు ఆయన తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయంతో గెలుపొంది, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రజలు కృషి చేయాలని ఆయన కోరారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసే కార్యాచరణ తెదేపా పార్టీ చేస్తోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సంక్షోభంలో ఉన్న ప్రభుత్వాన్ని సంక్షేమం దిశగా నడిపించాలంటే అది చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టేందుకు ప్రజలు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేపాడ నియోజకవర్గానికి చెందిన తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

## నాలుగో నెల పింఛన్ అందజేసిన మాదినేని



ప్రభుత్వం ఇవ్వకుంటే నెల నెల పింఛన్ డబ్బులు మేమందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు నాలుగో నెల నెరవేర్చారు.
శనివారం శెట్టూరు మండలం యర్రబోరేపల్లికి చెందిన మహిళ మరియమ్మకు చంద్రన్న స్ఫూర్తితో ఉమన్న ఆర్థిక సాయం రూ. 2750లు పింఛన్ టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టలకు నిధులు కేటాయించాలి

రాయలసీమలో పెండింగ్లో ఉన్న వేదవతి, గుడ్డ వుల, సిద్ధేశ్వరం, ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు వెంటనే కేటాయించాలని జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్లలో ఆయన మాట్లాడుతూ రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించడంలో సవతి ప్రేమ చూపుతోందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ వాసి అయినప్పటికీ సీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించ లేద న్నారు. టీడీపీ హయాంలో వేడవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్, ఎల్లెల్సీ స్టెప్టెన్ ఆధునికీకరణకు నిధులు విడుదులు చేస్తే వాటికి జగన్ ప్రభుత్వం రాగానే నిలిపి వేసిందని అన్నారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు విడుదలై పనులు ప్రారంభమవుతాయని అన్నారు

## ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేశారు

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారం చేపట్టి ప్రజలను మోసం చేశారని శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోట మండలం పోతనాపల్లి గ్రామంలో శనివారం శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జిఎస్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో గురించి గ్రామంలో మహిళలకు అలాగే ప్రజలకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం హయాంలో ఆర్థికంగా బలోపేతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అప్పులు పాలు అయిందని విమర్శించారు. ఉద్యోగాలు లేక పరిశ్రమల స్థాపన లేక రాష్ట్రంలో యువత వలస వెళ్లిపోయే పరిస్థితుల్లో రాష్ట్రంలో నెలకొన్నాయని ఆమె మండిపడ్డారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అకంటి విజయం చేకూరే విధంగా ప్రజలు కృషి చేయాలని ఆమె



పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, ఎస్. కోట మండల టీడీపీ పార్టీ ప్రచార కార్యదర్శి ఇందుకూరి శ్రీను రాజు, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కిలపర్తి ముత్యాలనాయుడు, నియోజకవర్గ టి. యెన్. ఎస్. ఎఫ్. ఉపాధ్యక్షులు గుమ్మడి గణేష్, గొర్రిపోటు రోహిణి కుమార్, మోపాడ చిన్ని కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా మినీ మేనిఫెస్టో విడుదల చేశారని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని పేర్కొన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన మహానాడు మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి పార్టీ



క్యాడర్‌కు శనివారం ఒక ప్రకటనలో సూచించారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహాశక్తి, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, ఇంటింటికీ తాగునీరు, యువగళం నిధి, అన్నదాత, పూర్ టూ రిచ్ వంటి 6 పథకాలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని అన్నారు. ఇందులో మహిళలు, యువతకు పెద్దపీట వేశారని అన్నారు. అలాగే బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావడం హర్షణీయమన్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెకు, ప్రతి వీధికి ఈ హామీలను తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. హామీలు ఎలా నెరవేరుస్తామని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలు, ఒక విషయం గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసు. దాన్ని పేదలకు పంచడం తెలుసని వివరించారు.

లోకేశ్‌పై దాడి అమానుషం....

కడప జిల్లా ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై యువగళం పాదయాత్రలో కోడిగుడ్లతో దాడిని పులివర్తి నాని ఖండించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పాదయాత్రలో కోడిగుడ్లుతో లోకేష్ పై దాడికి ప్రయత్నించారు ప్రొద్దుటూరులో లోకేష్ యువగళం సందర్భంగా పోలీసు సెక్యూరిటీ ఉన్నప్పటికీ దాడి జరగడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు మంచి పద్ధతి కాదని హితవు పలికారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పులివర్తి నాని డిమాండ్ చేశారు.

## వైసీపీ సర్కార్ అంతులేని దోపిడి

కుట్రలు, కుతంత్రాలకు మారుపేరైన వైసీపీ సర్కారు భూముల విలువలు పెంచడంలో కూడా ఒక పథకం ప్రకారం ప్రజలను దోచుకుంది. జూన్ 1 నుంచి భూముల విలువ పెంచాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం, కొన్నిరోజుల ముందు సర్వర్ డౌన్ నెపంతో కావాలనే రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది. జూన్ 1 నుంచి మార్కెట్ వ్యాల్యూ పెరుగుతుందని తెలిసి, అంతకుముందే రిజిస్ట్రేషన్లకోసం జనం పరుగులుతీస్తే కార్యాలయాల్లో సాంకేతికసమస్యలపేరుతో వ్యవహారాలు పూర్తిగా నిలిపే శారు. ప్రభుత్వం కావాలనే సర్వర్ డౌన్ చేసి, ప్రజలను ఇబ్బందిపెట్టిదన్నడంలో ఇటువంటి సందేహం లేదు. అద నపు భారం ప్రజలపై వేయడానికే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల సేవలను నిలిపివేసిందని ప్రజలు బహిరంగంగానే శాపనార్థాలు పెడుతున్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వనిర్ణయాలతో రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు హైదరాబాద్, బెంగుళూరుకు మకాం మార్చారు. ఈ పరిస్థితుల్లో అత్తెసరు గా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం మరింత దిగజారిపోయేలా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచింది. ఈ ఆర్థిక సంవత్సరం రిజిస్ట్రేషన్లరూపంలో రూ.4వేలకోట్లు అదనంగా రావాలని పెట్టుకున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరే పరిస్థితి కనిపించడంలేదు. కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం వస్తున్నా, ప్రజలపై భారీగాపన్నులు వేస్తున్నా ప్రభుత్వానికి ఆదాయం సరిపోవడం లేదంటే పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. సామాన్య, మధ్యతరగతి వర్గాలను ఇబ్బందిపెట్టే లా ప్రభుత్వం తీసుకున్న మార్కెట్ వ్యాల్యూ పెంపు నిర్ణయం ముమ్మాటికీ పాలకుల వైఫల్యంగానే చెప్పుకోవాలి.

కేంద్రప్రభుత్వం నుంది ఇటీవలే ప్రభుత్వానికి రూ.10వేలకోట్ల నిధులు వచ్చాయి. వాటికితోడు రకరకాల పన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్నారు. మద్యం, ఇసుక, నిత్యావసరాలు, పెట్రోల్ డీజిల్ ధరలు దేశంలో ఎక్కడాలేని విధంగా పెంచారు. సామాన్యుల్ని ఇబ్బందిపెట్టేలా ప్రభుత్వం ఇలాంటినిర్ణయాలు తీసుకోవడం ముమ్మాటికీ పాలకుల చేతగాని తనమే. ప్రభుత్వం ఎక్కడ రిజిస్ట్రేషన్లుఎక్కువ జరిగితే అక్కడ మార్కెట్ వ్యాల్యూ పెంచుతూ నిర్ణయం తీసుకుంటోంది. దానివల్ల కాస్తోకూస్తో జరిగే భూక్రయవిక్రయాలు కూడా స్తంభింది పోతున్నాయి. మార్కెట్ వ్యాల్యూ ఎలాపెంచాలి, ఎప్పుడుపెంచాలి, ఎక్కడ పెంచాలనే ఆలో చనకూడా ప్రభుత్వానికి లేదు. గతంలో ప్రభుత్వాలు మార్కెట్ వ్యాల్యూ పెంచాలంటే చాలా కసరత్తుచేసి, ఒకటికి పదిసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకునేవి. వైసీపీప్రభుత్వ నిర్ణ యం అంతిమంగా చిన్నచిన్నఆస్తులుకొనే సామాన్య, మధ్యతరగతివర్గాల ప్రజలకే భారంగా మారనుంది. పెంచిన మార్కెట్ వ్యాల్యూని తక్షణమే నిలిపివేయాలని ప్రజలు ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వేసిన వెంచర్స్ లో ప్లాట్లుకొనేవారిపై మరింత భారం పడుతుంది. అలానే ఇళ్లుకొనాలనుకునేవారి పై కూడా భారం పడనుంది. మార్కెట్ వ్యాల్యూ పెంపుదల నిర్ణయం ఎంతమాత్రం సరైందికాదు. చెత్తపన్ను వసూలుపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ,మిగతావిషయాలపై లేకపోవడం నిజంగా రాష్ట్ర ప్రజల దురదృష్టం..

# లోకేష్‌కు రక్షణ కల్పించాలని డిజిపికి లేఖ

యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ కు రాజకీయ ప్రత్యర్థులు, అసాంఘిక శక్తులతో ప్రాణహాని ఉందని, కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డీజీపీకి లేఖ రాశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, రాజ్యాంగ విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయని, రాజకీయ ప్రత్యర్థులు, అసాంఘిక శక్తులతో లోకేష్ కు ప్రాణహాని ఉందని అనేకమార్లు మీ దృష్టికితీసుకొచ్చాం. కానీ, సంబంధిత అధికారుల ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. యువగళం పాదయాత్రపై ఓ వర్గం పోలీసులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. ప్రొద్దుటూరులో వైకాపా ఎమ్మెల్యే ప్రొద్భలంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడిపై అసభ్యతర పదజాలంతో ఫ్లెక్సీలు వేశారు. దీనిపై నారా లోకేష్ స్థానిక పోలీసుల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆశ్చర్యకరంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై డీఎస్పీ నాగరాజు, ఎస్.ఐ రాజారెడ్డి, ఇబ్రహీంలు చర్యలు తీసుకోవడం మాని ఫ్లెక్సీలు వేయడంను సమర్ధించారు. ఈ నేపద్యంలో జూన్ 1 న వైసీపీ మద్దతుదారులు పాదయాత్ర చేస్తున్న లోకేష్ పై కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు విసిరారు. కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు విసిరినవారి వెనుక పోలీసులు ఉండటం దురదృష్టకరం. లోకేష్ కు భద్రత కల్పించడంలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన దుయ్యబట్టారు. లోకేష్ పై గుడ్లదాడి గురించి పోలీసులకు ముందే తెలుసు. అయినప్పటికీ రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారు.ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి. నిందితులపై క్రిమినల్ కేసు బుక్ చేయండని, లోకేష్‌కు రక్షణ కల్పించడంలో తమ బాధ్యతలను విస్మరించిన పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.



**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

# ప్రభుత్వ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సైకో తత్వానికి నిదర్శనం

- నిరంకుశత్వ పాలనలో నిరసనలు తెలియజేసే హక్కు పౌరులకు లేదా?
- ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికంలో ఉన్నామా?
- టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రాజ్యాంగం కల్పించిన హక్కులను జగన్ ప్రభుత్వం హరిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. జగన్ రెడ్డి నియంతృత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని కోరుతూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జనవరి 19, 2023న అప్పటి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచంద్ ను కలిసినందుకు వేధింపు చర్యలకు దిగుతున్నారు. జిపిఎఫ్, బీమా సొమ్ముల్ని జగన్ వాడుకోవడం, సమయానికి జీతాలు, ఆర్థిక ప్రయోజనాలు కల్పించకుండా ప్రశ్నిస్తే వేధిస్తారా? రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఫైనాన్షియల్ కోడ్‌లోని 72వ నిబంధన ప్రకారం ఉద్యోగులు, పెన్షన్లు, ఇతర క్లెయిమ్స్‌ను మొదటి హక్కుదారులుగా చేర్చాలని గవర్నర్‌ను కోరడం నేరమా? రాష్ట్రంలో హత్యలు చేసిన నేరస్తులు యదేచ్ఛగా తిరుగుతున్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఉద్యోగులు మాత్రం బిక్కు బిక్కుమంటు బ్రతుకుతున్నారు.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణతో పాటు మిగిలిన సభ్యులపై పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులకు పాల్పడుతున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయమని ప్రశ్నించినందుకు కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటు. వేతనం పొందటం ఉద్యోగుల హక్కు కాదా? సలహాదారులకు క్రమం తప్పకుండా వేతనాలు,అలవెన్సులు చెల్లిస్తూ ప్రభుత్వం సీపీఎస్ రద్దును అమలు చేయమన్నందుకు ఉపాధ్యాయులపై దాడులు చేయించారు. వేతనం పొందటం ఉద్యోగుల హక్కు కాదా? సలహాదారులకు క్రమం తప్పకుండా వేతనాలు, అలవెన్సులు చెల్లిస్తూ ఉద్యోగులకు మాత్రం వేతనాలు ఇవ్వరా? రెండు డీఏలకు సంబంధించిన 60 నెలల బకాయిలు ఓపిఎస్ ఉద్యోగాలు ఖాతాల్లోకి జమకాని వాస్తవం కాదా?

టెక్నికల్ సమస్య పేరుతో ఉద్యోగుల జీపీ ఎఫ్ ఖాతాల నుంచి వెనక్కి తీసుకున్న నగదును ఇంతవరకు తిరిగి ఎందుకు జమచేయలేదు? 11 వ పీఆర్సీ అమలులోకి వచ్చి సంవత్సరన్నర కాలం గడిచినా ఒక్కో ఉద్యోగిని రావాల్సిన బకాయిల లెక్కలు ఇప్పటికీ ఎందుకు తేల్చలేదు? వీటిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఇకనైనా ఉద్యోగులపై కక్ష్యసాధింపు చర్యలు ఆపి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఒడిశాలో జరిగిన ఘోర రైలుప్రమాదంలో వందలమంది ప్రాణాలుకోల్పోవడం భాదాకరం. మరణించిన వారిఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ..ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. - దేవినేని ఉమామహేశ్వరరావు



## రైలు ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి



శనివారం జరిగిన ఒరిస్సా రైలు ప్రమాదం పట్ల గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో 278 మంది మృత్యువాత పడటం భాదాకరమన్నారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికి ఇటువంటి ప్రమాదం చోటుచేసుకోవటం దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఉండే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను సాధ్యం అయినంత త్వరగా బందువులకు అప్పగించాలని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## చంద్రబాబును కలిసిన మాజీమంత్రి



విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబు నాయుడుని అరకు నియోజవర్గ టిడిపి నేత మాజీమంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా చంద్రబాబుతో మాజమంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంటా అరకు నియోజవర్గ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు



ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాల విద్యను నిర్వీర్యం చేసి. విద్యార్థుల భవితవ్యంతో ఆట్లాడేవిధంగా విద్యాశాఖ నిర్ణయాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా పరిగనిస్తారని అన్నారు. అందులో 3 నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు 99 మంది కంటే తక్కువ ఉంటే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు బదిలీ చేయాలని విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని అన్నారు. యూపి స్కూల్లో 6, 7, 8 తరగతులు కూడా ఉంటాయని వీరికి సబ్జెక్ట్ పరంగా ఉపాధ్యాయులు పాఠాలను బోధించాల్సి వస్తుందని అన్నారు. ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో 4 నుండి 5 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు లేక ముగ్గురు ఎస్ జి టీ లు ఉంటారని అన్నారు. విద్యార్థులు తక్కువగా ఉన్నారని స్కూల్ అసిస్టెంట్ లను వేరే పాఠశాలకు బదిలీ చేస్తే ఇదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఏంటని విద్యా శాఖను గంటా నూకరాజు ప్రశ్నించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎసరు పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమా.? విద్యార్థుల భవితవ్యంతో విద్యాశాఖకు సంబంధం లేదా.? అని ఘాటుగా ప్రశ్నించారు.

ప్రతీ నిరుపేద కుటుంబంలో ఉన్న పిల్లలందరూ పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని ప్రతీ గ్రామానికి పాఠశాలను ఏర్పాటు చేసిన గత ప్రభుత్వ నిర్ణయాలకు ఇప్పుడు మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యత్యాసం గమనించారా.? అని అడిగారు.

## పార్టీ అధినేతదే అంతిమ నిర్ణయం



కౌరవ సభ కష్టాలు పోయి గొప్ప గౌరవసభ రావాలంటే తెలుగుదేశం పార్టీ భారీ గెలుపుతోనే సాధ్యమని. అది నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్య మంత్రిగా కావడంతొనే నేరవేరుతొందని శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ అన్నారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలోని తన నివాసం నుంచి శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు. గౌరవ సభలోకి తెలుగుదేశం పార్టీని పంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, అందుకే ప్రతీ నియోజకవర్గంలో గట్టి అభ్యర్థులునిలుపుతానని చంద్రబాబు స్పష్టంగా చెప్పడం పట్ల తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి. ప్రజలు బ్రహ్మరథం పడుతూ అఖండ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని. దీనితో నియోజకవర్గలలో పార్టీ అభ్యర్థులగా పోటీ చేయడానికి చాలా నియోజక వర్గాలలో ఆశావాహులు భారీగా పెరిగారని. అది తప్పు పట్టాల్సిన పని లేదని తమ అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయం అంతిమమని అన్నారు. కుటుంబం అంటే ఎన్నో గొడవలు ఉంటాయని అలాగే పార్టీలో కూడా చిన్న చిన్న మనస్పార్ధాలు ఉంటాయని అన్నారు. అంతేగాని ప్రశార్థులు తమ కుటుంబం పైకి వస్తే ఊరుకునేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

తామంతా ఏకమై తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు కేటాయించిన అభ్యర్థిని గెలిపించుకుని తీరుతామని అన్నారు.

## రైలు ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి: ధూళిపాళ్ల



" ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూన్నాను." ప్రమాదంలో గాయపడిన భాదితులకు మెరుగైన చికిత్స అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## మృతిచెందిన ఆత్మలకు శాంతి కలగాలి: సామకోటి

ఒడిశాలో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు ఘోర ప్రమాదానికి గురికావడం అత్యంత దురదృష్టకరం. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం, వందల మంది క్షతగాత్రులు కావడం బాధాకరం. సహాయ చర్యలను ముమ్మరం చేయడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించడంతో పాటు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచే విషయంలో ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలని పుట్టపర్తి తెలుగుదేశం కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు.

## ఒడిశా రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది : కింజరాపు



ఒడిశా రైలు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఒకేసారి 278 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం మనసు జీర్ణించుకోలేక పోతోందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి మనోస్థైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు. గాయపడిన వారికి ఒడిశా ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైల్వే అధికారులతో మాట్లాడి ఏపీకి చెందిన బాధితుల వివరాలను సేకరించాలన్నారు. వారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మృతుల కుటుంబాలను కేంద్రం అన్ని విధాల ఆదుకోవాలన్నారు.

### కొనకళ్ళ, నారాయణరావు తీవ్ర దిగ్భ్రాంతి

ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద ఘటన పై కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజి పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు గారు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథ రావు(బుల్లయ్య ) గార్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .ఈ ఘటనలో 278 మందికిపైగా చనిపోయారని తాజా సమాచారం. ప్రమాదంలో చనిపోయిన ప్రయాణికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరుతూ, మృతుల కుటుంబాలకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాలైన ప్రయాణీకులకు, క్షతగాత్రులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందివ్వాలని, అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు కోరారు.



అలాగే దుర్ఘటనకి సంబంధించి, మన కృష్ణా ప్రాంతం ప్రజలు ఎవరైనా వుంటే, వారికి సహయ సహకారాలు అందించడానికి జిల్లా కలెక్టరు కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదన్నారు.
కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెంబరు- 08672 252572 మరియు 78934 29231
ఈ నెంబర్లు 24 గంటలు అందుబాటులో ఉంటాయని బాధిత కుటుంబ సభ్యులు గమనించవలసిందిగా వారు కోరారు.



"క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నాం. ప్రస్తుతం సహాయకచర్యలపై పూర్తిగా దృష్టి సారించాం. ఘటనాస్థలిలో సాధారణ పరిస్థితులు ఏర్పడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైలు ప్రమాద కారణాలను ఇప్పటికిప్పుడు చెప్పలేం. - అశ్వినీ వైష్ణవ్

# ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం

## 278 మంది మృతి, 900 మందికి గాయాలు

### యశ్వంత్‌పూర్-హౌరా, కోరమాండల్, గుడ్స్ రైలుతో ప్రమాదం

### మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా

### ఘటనా స్థలికి రైల్వే మంత్రి, ఒడిశా సీఎం



కోల్‌కతాకు దక్షిణాన 250 కి.మీ, భువనేశ్వర్‌కు 170 కి.మీ ఉత్తరాన బాలాసోర్ జిల్లాలోని బహనాగా బజార్ స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. శుక్రవారం ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన ఒక పెద్ద రైలు ప్రమాదంలో కనీసం 278 మంది మరణించారు. గాయపడిన 900 మంది ప్రయాణికులను గోపాల్‌పూర్, ఖంతపరా, బాలాసోర్, భద్రక్‌చ సోరో ఆసుపత్రులకు తరలించారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో యశ్వంత్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, గూడ్స్ రైలుతో ఈ ప్రమాదం జరిగింది. 200 అంబులెన్స్‌లు, 50 బస్సులు, 45 మొబైల్ హెల్త్ యూనిట్లు, 1200 మంది సిబ్బంది ప్రమాద స్థలంలో పనిచేస్తున్నారని భువనేశ్వర్‌లోని అధికారులు తెలిపారు. మృతదేహాలను ట్రాక్టర్లతో సహా అన్ని రకాల వాహనాల్లో ఆస్పత్రులకు తరలిస్తున్నారు. 12864 బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన అనేక కోచ్‌లు హౌరాకు వెళ్లే మార్గంలో పట్టాలు తప్పడంతో పాటు పక్కనే ఉన్న ట్రాక్‌లపై పడిపోయాయని అధికారి తెలిపారు. ఈ పట్టాలు తప్పిన కోచ్‌లు 12841 షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్నాయి. దాని కోచ్‌లు కూడా బోల్తా పడ్డాయి ఒక అధికారి చెప్పారు. పట్టాలు తప్పిన కోచ్‌ల కింద నుంచి మృతదేహాలను బయటకు తీయడానికి గ్యాస్ కట్టర్‌లను ఉపయోగించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాష్ట్రంలో ఒకరోజు సంతాప దినంగా ప్రకటించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల పరిహారాన్ని కేంద్రం ప్రకటించింది. ప్రమాదంపై దర్యాప్తునకు అత్యున్నత స్థాయి దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేశామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దుర్ఘటన ప్రాంతానికి ఆయన తరలివెళ్లారు.

150 మంది ఆంధ్రులు

శుక్రవారం ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదానికి సంబంధించి రెండు రైళ్లలోనూ దాదాపు 150 మంది ఆంధ్రులున్నారు. వారి పరిస్థితి ఎలా ఉందో తెలియరాక వారి బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హెల్ప్‌లైన్లకు ఫోన్లు చేసి తమతమ వారి గురించి వాకబు చేస్తున్నారు.

## సిసోడియాకు తాత్కాలిక బెయిల్



ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడు, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అనారోగ్యంతో ఉన్న తన భార్యను కలుసుకునేందుకు మధ్యంతర ఉపశమనం పొందిన అనంతరం శనివారం తీహార్ జైలు నుంచి తన నివాసానికి చేరుకున్నారు. నగర పాలక సంస్థ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన కేసుల్లో అరెస్టయిన ఆప్ నేతను ఆయన భార్యను కలిసేందుకు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం అనుమతించింది. సిసోడియాను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తన భార్యను కలిసేందుకు అనుమతించిన తన నివాసానికి తీసుకెళ్లాలని తీహార్ జైలు సూపరింటెండెంట్‌ను జస్టిస్ దినేష్ కుమార్ శర్మ ఆదేశించారు. సిసోడియాను భద్రతా ఏర్పాట్లతో ఉదయం 9 గంటలకు ఆయన నివాసానికి తీసుకెళ్లినట్లు జైలు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఈ కుంభకోణంలో సిసోడియా పాత్రపై ఆరోపిస్తూ ఫిబ్రవరి 26న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అరెస్టు చేసి అప్పటి నుంచి కస్టడీలో ఉన్నారు. సీబీఐ కేసులో ఆయనకు మే 30న హైకోర్టు బెయిల్ నిరాకరించింది.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన కేసులో మార్చి 9న అరెస్టు చేసిన ఆయన ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. సిసోడియా తన కుటుంబంతో తప్ప మీడియాతో లేదా మరే ఇతర వ్యక్తులతో సంభాషించరాదని, ఫోన్ లేదా ఇంటర్నెట్‌ను కూడా యాక్సెస్ చేయరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# రక్తదానానికి కదిలొచ్చిన యువకులు



ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీ కొన్న ఘటన వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కొందరు స్థానికులు మానవత్వాన్ని చాటుకున్నారు. గాయపడిన వారికి రక్తం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. బాలేశ్వర్ సమీపంలోని బహానగా బజార్ వద్ద జరిగిన ఈ దుర్ఘటనలో 238 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 900 మందికి పైనే గాయపడ్డారు. క్షతగాత్రులను బాలేశ్వర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు సమీప ఆసుపత్రులకు తరలించారు. అయితే ఈ పరిస్థితుల్లో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుందని ఆలోచించిన వందలాదిమంది యువకులు నిన్న రాత్రే బాలేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. వీరంతా ఏ పిలుపూ లేకుండానే స్వచ్ఛందంగా ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. గంటల తరబడి వేచి ఉండి మరీ.. క్షతగాత్రులకు రక్తదానం చేస్తున్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత స్థానికులు చురుగ్గా స్పందించారు. ఘటనాస్థలానికి వెళ్లి సహాయకచర్యలు చేపట్టారు. బోగీల్లో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. "ప్రమాదం గురించి తెలియగానే మేం వెంటనే అక్కడకు బయల్దేరాం. దాదాపు 200-300 మందిని కాపాడగలిగాం" అని ఓ స్థానికుడు మీడియాతో అన్నారు.

## బీజేపీ నేత హత్య

కూచ్ బెహార్ జిల్లాలోని దిన్‌హటా సమీపంలో శుక్రవారం బీజేపీ నాయకుడిని దుండగులు అతని ఇంట్లోకి చొరబడి కాల్చి చంపారు. ప్రశాంత రాయ్ బసునియా (30)ను తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు హత్య చేశారని బీజేపీ ఆరోపించింది. కానీ తృణమూల్ ఆ అభియోగాన్ని ఖండించింది. బసునియా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నారని పేర్కొంది. దర్యాప్తు కొనసాగుతోందని, హత్యపై మరింత వ్యాఖ్యానించలేదని పోలీసులు తెలిపారు. బసునియా దిన్‌హటా సబ్‌డివిజన్‌లో బిజెపి స్థానిక కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారని వర్గాలు తెలిపాయి.

## మణిపూర్‌లో కుకీ ఉగ్రదాడిలో ?

## 15 మందికి గాయాలు

మణిపూర్‌లోని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో రెండు గ్రామాలపై కుకీ ఉగ్రవాదులు అత్యాధునిక ఆయుధాలు, బాంబులతో దాడి చేయడంతో కనీసం 15 మంది గాయపడ్డారని పోలీసులు శనివారం తెలిపారు. ఫయెంగ్, కంగ్‌చుప్ చింగ్‌ఖోంగ్ అనే రెండు గ్రామాల వద్ద ఉన్న రాష్ట్ర పోలీసులు, మణిపూర్ రైఫిల్స్ సిబ్బంది ప్రతీకారం తీర్చుకోవడంతో శుక్రవారం రాత్రి నాలుగు గంటలకు పైగా కాల్పులు జరిగాయి. తరువాత ఉగ్రవాదులను సమీపంలోని కొండలపైకి నెట్టినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఇంఫాల్‌లోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రాజ్ మెడిసిటీలో చేర్చామని, గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వారు తెలిపారు .

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత్‌లో రైలు ప్రమాదం చాలా విచారకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో నా ఆలోచనలు బాధితులు కుటుంబ సభ్యుల చుట్టే ఉన్నాయి. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. - జస్టిన్ ట్రూడో



## పాక్‌కు మోదీ కంటే ఇమ్రాన్‌తోనే పెద్దముప్పు: పాక్ రక్షణమంత్రి



భారత ప్రధాని నరేంద్ర మోదీ కంటే పాకిస్తాన్‌కు తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌తోనే పెద్ద ముప్పు పొంచివుందని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఎం ఆసిఫ్ పాక్ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. 'మీ విదేశీ శత్రువు మీకు తెలుసు. పాకిస్తాన్‌లో ఇక్కడే పుట్టి ఆ దేశం (భారతదేశం) నుంచి వచ్చిన శత్రువు కంటే పెద్ద ముప్పుగా ఉన్న శత్రువును ప్రజలు ఇప్పటికీ గుర్తించలేకపోతున్నారు. నరేంద్ర మోదీ కంటే ఇమ్రాన్ ఖాన్ పాకిస్తాన్‌కు ప్రమాదకరమని, దీనిని ప్రజలు చూడలేకపోతున్నారన్నారు. ఆయన మన మధ్య ఉన్నాడు. ఎవరు ఎక్కువ ప్రమాదకరమైనవారు? మన మధ్య ఉన్నవాడా లేక ఎదురుగా నిలబడినవాడా?" అడిగాడు ఆసిఫ్. మే 9న ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్ తర్వాత పాకిస్థాన్‌లో జరిగిన నిరసనలు 'తిరుగుబాటు' అని ఆసిఫ్ అన్నారు

## ప్రజాస్వామ్యం పతనమైతే ప్రపంచంపై ప్రభావం: రాహుల్



భారత ప్రజాస్వామ్యం ప్రపంచ ప్రజా ప్రయోజనం అని పేర్కొంటూ, దాని "పతనం" ప్రపంచంపై ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ఆయన యుఎస్‌లో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ప్రజాస్వామ్య సమస్య దేశ అంతర్గత విషయమని బహుళ సెట్టింగులలో అన్నారు. "ఇది మా పని. భారతదేశంలో ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేయడం తమ పని ఆయన చెప్పారు.

## జూన్ 22న అమెరికన్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగం



జూన్ 22న అమెరికనను హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ సంయుక్త సమావేశంలో ప్రసంగించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం అందింది. ఇది విదేశీ ప్రముఖులకు ప్రతిష్టాత్మకమైన గౌరవంగా భావిస్తారు. భారతన భవిష్యత్తు కోసం తన దార్శనికతను పంచుకోవడానికి, ప్రపంచ సవాళ్లను చర్చించడానికి మోదీకి ఈ ఆహ్వానం హైలైట్ చేస్తుంది. అదనంగా, ఈ ఆహ్వానం భారతదేశం, యుఎస్ మధ్య లోతైన సంబంధాలను సూచిస్తుంది.

## దాడిపై పుస్తకం రాస్తున్న రష్డీ

రచయిత సల్మాన్ రష్డీ గత సంవత్సరం న్యూయార్క్‌లో వేదికపై తనపై జరిగిన కత్తి దాడి గురించి పుస్తకం రాస్తున్నారు. ఈ దాడిలో ఆయన ఒక కంటి చూపు కోల్పోయారు. దాడి ప్రాముఖ్యత, దాని ప్రభావాన్ని అన్వేషించడం ఈ పుస్తకం లక్ష్యం. రష్డీ తన ఇటీవలి పుస్తకం 'విక్టరీ సిటీ'కి గద్య పతకాన్ని అందుకున్న కార్యక్రమంలో ఈ ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు.

## మెక్సికోలో సంచుల్లో మానవ అవశేషాలు

మెక్సికోలోని గ్వాడలజారా సమీపంలోని ఒక జార్జ్‌లో డజన్ల కొద్దీ మానవ అవశేషాలు ఉన్న సంచులు కనుగొన్నారు. తప్పిపోయిన ఎనిమిది మంది యువకులకు సంబంధించిన కొన్ని అవశేషాలు ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. విచారణ కొనసాగుతోంది. గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. మెక్సికోలో అత్యధిక సంఖ్యలో తప్పిపోయిన వ్యక్తులు ఉన్నారు.

# పాక్‌లో మానవ హక్కుల న్యాయవాది కిడ్నాప్



తన భర్త, పాకిస్తాన్ న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త జిబ్రాన్ నాసిర్‌ను గురువారం రాత్రి కొంతమంది సాయుధ వ్యక్తులు కిడ్నాప్ చేశారని ఆయన భార్య మన్నా పాషా తెలిపారు. నసీర్ తమ కస్టడీలో ఉన్నట్లు ఏ సంస్థా ధ్రువీకరించలేదు. అయితే దేశం తాజా రాజకీయ గందరగోళంలో చిక్కుకున్న నేపథ్యంలో ఈ అపహరణ జరగడం గమనార్హం. భార్యాభర్తలిద్దరూ హోటల్‌లో భోజనం చేసి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో వారి కారును కొంతమంది సాయుధులు అడ్డగించి తానెంతగా వారిస్తున్నా నశీర్‌ను అపహరించుకుని తీసుకెళ్లారని ఆమె చెప్పారు. నసీర్‌ను ఎందుకు తీసుకెళ్తున్నారో వివరణ ఇవ్వలేదని ఆమె అన్నారు. పాషా పోలీసులతో కేసు పెట్టడానికి ప్రయత్నించారని, అయితే వారు అధికారికంగా నమోదు చేయడానికి ఇష్టపడలేదని చెప్పారు. సింధ్ ప్రావిన్షియల్ ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్య కోసం చేసిన అభ్యర్థనపై స్పందించలేదు. 2018 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన నాసిర్, దేశంలో జరిగిన బహుళ మానవ హక్కుల ఉల్లంఘనలపై బహిరంగ విమర్శకుడు. అనేక ప్రముఖ కేసుల్లో న్యాయవాదిగా బాధితులకు ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీకి చెందిన నాయకులను సామూహిక అరెస్టులు, ఈ నెల ప్రారంభంలో హింసాత్మక నిరసనల తరువాత సైనిక కోర్టుల్లో వారిని విచారించే చర్యను ఆయన విమర్శించారు. సైనిక న్యాయస్థానాలు తగిన చట్టపరమైన ప్రక్రియను ఉల్లంఘిస్తున్నాయని హక్కుల సంఘాలు చెబుతున్నాయి. నశీర్‌ను క్షేమంగా చేయాలని, ఆయన అపహరణకు బాధ్యత వహించాలని స్వతంత్ర హక్కుల సంస్థ పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ పిలుపునిచ్చింది.

## 198 మంది భారతీయ జాలర్ల విడుదల

పాకిస్తాన్ జైల్లో ఉన్న 198 మంది భారతీయ జాలర్లను విడుదల చేసి వాఘా సరిహద్దులో భారత్‌కు శుక్రవారం అప్పగించింది. దేశ జలాల్లో అక్రమంగా చేపల వేట సాగిస్తున్నారనే ఆరోపణతో అరెస్టయి ఇక్కడి జైలులో మగ్గుతున్న 198 మంది భారతీయ మత్స్యకారులను పాకిస్తాన్ అధికారులు విడుదల చేసి, వాఘా సరిహద్దులో భారత్‌కు అప్పగించారు.

## హైతీ మాజీ ప్రధానిపై యుఎస్ నిషేధం



హైతీ మాజీ ప్రధాన మంత్రి లారెంట్ లామోతేపై అమెరికా నిషేధం విధించింది. కరేబియన్ ద్వీప దేశంలో అవినీతిపై కొనసాగుతున్న అణిచివేతలో నేపథ్యంలో హైతీ మాజీ ప్రధాని లారెంట్ లామోతేను అమెరికాలో ప్రవేశించకుండా నిషేధం విధించారు. యుఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ శుక్రవారం లామోతేపై ఆంక్షలను ప్రకటించారు. ఈ అవినీతిలో లామోతేకు ప్రమేయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయనపై 60 మిలియన్ డాలర్ల దుర్వినియోగం ఆరోపణలున్నాయి. 11.4 మిలియన్లకు పైగా ప్రజలు నివసిస్తున్న లాటిన్ అమెరికన్ దేశం, ముఠా హింస, రాజకీయ అస్థిరతతో అట్టుడికిపోతోంది.

# 45 సంచుల్లో మానవ శరీర భాగాలు



మెక్సికో సిటీ: ఉత్తర అమెరికా దేశం మెక్సికోలో ఒళ్లు గగుర్పొడిచే ఘటన వెలుగులోకి వచ్చింది. 45 సంచుల్లో మానవ శరీర భాగాలను పోలీసులు గుర్తించారు. కొద్దిరోజుల క్రితం కనిపించకుండా పోయిన యువతీయువకుల గురించి దర్యాప్తు చేస్తుండగా ఈ దారుణం వెలుగుచూసింది. స్థానిక అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. జాలిస్కో రాష్ట్రంలోని గాడలాజారా సమీపాన ఒక లోయలో ఈ బ్యాగులు బయటపడ్డాయి. అవి స్త్రీ పురుషుల శరీర భాగాలని అధికారులు తెలిపారు. మే 20న దాదాపు 30 ఏళ్ల వయసున్న ఏడుగురు యువతీయువకులు కనిపించకుండా పోయారు. వారంతా ఒకే కాల్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. ఆ కాల్ సెంటర్‌కు సమీపంలోనే ఈ బ్యాగులు దొరికాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆ కాల్ సెంటర్‌పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాదకద్రవ్యాలు, రక్తపు మరకలతో ఉన్న వస్తువులను గుర్తించినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఇదిలా ఉంటే.. ఆ శరీరభాగాలు ఎవరివనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హెూటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.





# వీసా లేకుండా విదేశాలు చూద్దాం!

సమ్మర్ హాలీ డేస్ అనగానే చాలామంది ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు. కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్తొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

## మాల్దీవులు

సమ్మర్ హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.





## ఇండోనేసియా

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.



## బ్యాంకాక్ (థాయిలాండ్)

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రబి, ఫుకెట్, ఫిఫీ దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

## శ్రీలంక

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

## వియత్నాం

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

## కాంబోడియా

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ-వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

